నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
ఆదివారం | జులై 07, 2024 | www.navatelangana.com

టీఎస్ యుటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ద్వారా రూ.6లక్షల చెక్ పంపిణీ

నవతెలంగాణ-ములుగు



పార్లమెంట్ ఎన్నికల విధుల్లో బ్రెయిన్ స్ట్రోక్ వల్ల మృతి చెందిన పోరిక మధుకుమార్ (ఆశ్రమ ఉన్నత పాఠశాల టీచర్ భూర్గుపేట) సంస్మరణ సభ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం పొడెం సమ్మయ్య అధ్యక్షతన మదనపల్లిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుటుంబ సంక్షేమ నిధి కోశాధికారి జి నాగమణి హాజరై మాట్లాడారు. మధుకుమార్ మృతి ఉపాధ్యాయ లోకానికి సంఘానికి తీరని లోటు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘంగా మధుకుమార్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మధు కుమార్ కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమనిధి పథకం ద్వారా ఆరు లక్షల రూపాయలు చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవరెడ్డి, రాష్ట్ర నాయకులు జీ నరసింహా, ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ములుకాల వెంకటస్వామి, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి శరత్‌రెడ్డి బి రామ్‌కుమార్, ఉపాధ్యాయులు రాజారత్నం, పాపారావు, రాజేష్, కుమార్, భాస్కర్‌రావు, శివరాం పాల్గొన్నారు.

అడిషనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కమిషనర్ కష్టారెడ్డిని సీఐటీయూ, టీఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు టి ఉప్పలయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, బోట్ల బిక్షపతి టీఎంఆర్పిఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు, వేల్పుల ధర్మరాజు జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్, బొట్ల రమేష్, రాజారపు భాస్కర్, మున్నంగి రఘు, యాస బాబు, ఇమ్మడి సాగర్, సుజాత తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని, కార్మికు ల సమస్యలను సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరగా అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.



ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన న్యాయ చట్టాలను రద్దు చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. శనివారం శివనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో మేడిది అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన మేకల రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన భారతీయ సురక్ష సైదంగా, ఈవిడియెంట్స్ చట్టాన్ని భారత దేశ సాక్షసహిత డీఎస్సీ యువిగా పేరు మార్చి వ్యక్తి స్వేచ్ఛను హక్కును కాల రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను ఉభయ సభల నుంచి బహిష్కరించి నూతన చట్టాలు ఆమోదింపచేసుకున్న తీరు ప్రజా స్వామికమన్నారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా చట్టాలను రూపొందించడం నియంతత ధోరణికి అద్దం పడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్కే బాష్మియా, బుస్సా రవీందర్, గుండె బద్రి, కుమార్, పరికరాల రమేష్, ఎండీ కాసిం పాల్గొన్నారు.



బాలజ్యోతి హైస్కూల్‌లో వన మహోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి హైస్కూల్‌లో శనివారం వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్లకార్డ్స్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి మాట్లాడుతూ మొక్కలను పెంచడం ద్వారానే మానవాళికి మంచి జరుగుతుందని అన్నారు. నేడు మనం నాటే మొక్కలు భవిష్యత్ తరాలకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజుమ్, కళ్యాణి, ప్రదీప్ సతీష్, అక్రమ్ పాల్గొన్నారు.



విజ్ఞాన భారతి హైస్కూల్‌లో..

కాశిబుగ్గ ఎల్బీనగర్‌లోని శ్రీసాయి విజ్ఞాన భారతి హై స్కూల్‌లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సరైన సమయంలో వర్షాలు పడక పంటలు పండడం లేదని, దీని వల్ల మానవ జీవితానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చూడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి : ఆర్ఎస్పీ

నవతెలంగాణ-పర్వతగిరి

దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనును వేధించిన అశ్వరావుపేట సీఐ జితేందర్‌రెడ్డిని సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనును సీఐ వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సైని వేధింపులకు గురి చేసిన సీఐపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని కుమార్ ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దుబ్బర సురేందర్, బానోతు హూన్యా నాయక్ పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-పర్వతగిరి

భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా వేడుకలను శనివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, నేషనల్ వుమెన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ కంజర్ల రవికుమార్, వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కంజర్ల మహేష్, యాదవ సంఘం జిల్లా నాయకులు మామిళ్ల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల నాయకులు చంద్రమౌళి, వివిధ సంఘాల నాయకులు ఆరోగ్యం, జంగం కుమార్, బర్ల బలరాం, దోమల చింటూ, నవీన్, కొండేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ : భారత దేశ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను 27వ డివిజన్ ఎల్బీఆర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడ శారద, రమ్య కొండపర్తి శ్రీలత, ఓరుగంటి రేణుక, రబ్బాని, పద్మ, నజియా, స్వరూప, శ్రీనివాస్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో మహిళ రక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-నల్లబెల్లి

మహిళ రక్షణ చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత్, సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభా రాణి, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న గృహహింస, వరకట్నం, పనిచేసే చోట వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లల అమ్మకం, రవాణా, నివారణ కోసం రక్షణ కల్పించడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి 181మహిళా హెల్ప్ లైన్ సలహాకు ఫోన్ చేయాలని సూచించారు. వివిధ రకాల వేధింపులు, హింసలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



వర్షంతో రైతన్న హర్షం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో పలు గ్రామాలలో శనివారం సాయంకాలం సమయంలో మోస్తారు వర్షం కురిసింది.తొలకరి జల్లులకు రైతన్న విత్తనాలు విత్తి ఎదురుచూస్తున్న సమయంలో వర్షాలు కురవడంతో తమ పంటలు పండడానికి వీలుగా మారిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మరో ముగ్గురు ఎమ్మెల్సీల జంప్..?

ఖాళీ కానున్న బీఆర్ఎస్
చర్చనీయాంశంగా జంపింగ్‌లు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరే అవకాశమున్నట్లు తెలుస్తుంది. తాజాగా బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8 మంది ఎమ్మెల్సీలున్నారు. ఇందులో తాజాగా పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన తీన్మార్ మల్లన్న కాగా, బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలలో తాజాగా బీఆర్ఎస్‌ను వీడి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. మిగిలిన ఐదుగురు ఎమ్మెల్సీలలో మరో ముగ్గురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరుగుతుంది. ఈ మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టిసారించినట్లు పార్టీ వర్గాల్లో బలమైన ప్రచారం జరుగుతుంది. వరుసగా నేతలు పార్టీలు మారుతుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8మంది ఎమ్మెల్సీలుండగా తాజాగా పట్టభద్రుల నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు. ఇదిలావుంటే టీచర్ నియోజకవర్గం నుంచి ఎ. నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. మిగతా ఆరుగురు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్‌కు చెందిన వారే కాగా, ఇందులో తాజాగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. మిగిలిన ఐదుగురు ఎమ్మెల్సీలలో మరో ముగ్గురు కాంగ్రెస్‌లో చేరు తారని ప్రచారం జరుగుతుంది. బీఆర్ఎస్‌లో వున్న ఐదుగురు ఎమ్మెల్సీల్లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, సిరికొండ మధు సూధనాచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్ రావులున్నారు. వీరిలో డాక్టర్ బండా ప్రకాశ్ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి తొలుత రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. అనంతరం బీఆర్ఎస్‌ను ఈటెల రాజేందర్ వీడడంతో అదే సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ బండా ప్రకాశ్‌ను ఎమ్మెల్సీగా అవకాశమిచ్చి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవిని ఇచ్చారు. 'బండా' కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. శాసనమండలిలో మెజార్టీ సాధించడానికి కాంగ్రెస్ పెద్దలు ఎమ్మెల్సీలపై దృష్టి కేంద్రీకరించి బీఆర్ ఎస్‌లో వున్న ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చు కుంటున్నారు. త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మరో ముగ్గురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరుతారని విశ్వసనీయంగా తెలిసింది.

అదే బాటలో..

మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావులు సైతం కాంగ్రెస్‌లో చేరుతారని తెలుస్తుంది. శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ ఓటమిపై 'తక్కళ్లపల్లి' బహిరంగంగా ముక్కు సూటిగా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. భజనపరుల వల్లే పార్టీ ఓటమి పాలయ్యిందని ఆరోపణలు చేశారు. 'తక్కళ్లపల్లి' వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో కలకలం సృష్టించాయి. ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తొలుత టీడీపీలో సుదీర్ఘకాలం పని చేశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డితో సంబంధాలే కాకుండా ఆమె గురువుగా భావించే కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్‌లో చేరడంతో సత్యవతి రాథోడ్ కాంగ్రెస్‌లో చేరుతారని కాంగ్రెస్‌లో జోరుగా ప్రచారం సాగుతుంది. ఏదేమైనా బీఆర్ఎస్‌లో ఉన్న ఎమ్మెల్సీలకు అవసరం మేరకు హామీలనిచ్చి వారిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గతంలో 8మంది ఎమ్మెల్సీలలో ఏడుగురు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ నేతలే వుండగా, పట్టభద్రుల నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందగా, తాజాగా ఎమ్మెల్సీ సారయ్య కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు ఐదుగురు ఎమ్మెల్సీలున్నారు. ఇందులో మరో ముగ్గురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరితే ఇక బీఆర్ఎస్‌లో ఇద్దరు ఎమ్మెల్సీలు మాత్రమే మిగిలే అవకాశాలున్నాయి.

ఎంజీఎంలో డాక్టర్ల అలసత్వంపై కలెక్టర్ సీరియస్

ఆస్పత్రిలో స్వయంగా సందర్శించి ఆకస్మిక తనిఖీ
ముందస్తు సంతకం చేసిన డాక్టర్ సస్పెన్షన్
గైర్హాజరైన డాక్టర్లకు షోకాజ్ నోటీసులు
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. శనివారం ఆసుపత్రిని స్వయంగా సందర్శించి రోగులతో సౌకర్యాలపై ముచ్చటించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను స్వయంగా పరిశీలించారు. విధులకు హాజరు కాని డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ముందస్తుగా హాజరు రిజిష్టర్‌లో సంతకం చేసిన డాక్టర్‌ను సస్పెండ్ చేయాలని సిఫారసు చేశారు. ఆసుపత్రిలోని ఓపి, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైకియాట్రీ, న్యూ మేల్ సర్జికల్ వార్డు, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, పిల్లల ఐసీయూ, పీఐసీయూ, ఎస్ఎన్‌సీయూ, సెంట్రల్ ల్యాబ్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ తదితర విభాగాలను పరిశీలించారు. విధుల్లో లేని డాక్టర్ల గైర్హాజర్‌పై సైతం కలెక్టర్ మండిపడ్డారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపి సేవలు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా ? లేదా ? తెలుసుకున్నారు. ల్యాబ్ విభాగాన్ని తనిఖీ చేసి డయాగ్నస్టిక్స్ పరీక్షల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐసీయూ, వెంటిలేటర్లకు సంబంధించిన పరికరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది గురించి ఆరా తీశారు. ఆసుపత్రులలో అవసరమైన మందులు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన సమయానికి వైద్యులు, సిబ్బంది హాజరై వైద్యసేవలందించాలని ఆదేశించారు. చిన్న పిల్లల విభాగాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్న పిల్లలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి ? పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డెంగ్యూ, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషంట్లకు ఇబ్బంది కలుగకుండా సేవలందించాలన్నారు.

ముందస్తు సంతకాలు చేసిన డాక్టర్ సస్పెన్షన్

హాజరు రిజిష్టర్‌లో జూలై నెలలో మొత్తం ముందస్తుగా సంతకాలు చేసిన డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎంజీఎం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. అన్ని విభాగాల హాజరు రిజిష్టర్, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి, గైర్హాజరైన డాక్టర్లు, సిబ్బందికి షోకాజ్ నోటీసులివ్వాలని ఆదేశించారు. ఎంజీఎం ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంకితభావంతో వైద్యులు, సిబ్బంది పని చేయాలని కోరారు. డాక్టర్లు, సిబ్బందిపై పర్యవేక్షణ, సమన్వయ లోపాలకు గల కారణాలు తెలపాలని ఎంజీఎం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆసుపత్రి పరిశీలనలో వెలికిచూసిన లోపాలను కలెక్టర్ నేరుగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)ని కోరారు. కలెక్టర్ వెంట వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకట రమణ, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. చంద్రశేఖర్, ఆర్‌డిఓ కృష్ణవేణి, ఆర్ఎంఓ డాక్టర్ మురళి, ఆర్ఎంవో శ్రీనివాస్, తహశిల్దార్ ఇక్బాల్, టిజిఎంఐఐసి ఈఈ ప్రసాద్ తదితరులున్నారు.

ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ అధికారులకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు, ప్రైవేటు బుక్‌స్టాల్ యాజమాన్యాలు కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుబారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు పాఠశాల యజమాన్యాల దగ్గరనే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని నిబంధనలు అమలు చేస్తూ ఆ నిబంధనలు బుక్‌స్టాల్ యజమానుల చేతిలోకి ఆజమాయిషి ఇచ్చి వారికి ఇష్టం వచ్చిన ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుభారం మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల యజమాన్యాలపై బుక్స్టాల్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు పకడ్బందీగా విద్యకు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక బారాలు మోపకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సాంఘిక సంక్షేమ, గిరిజన హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించి మెనూ ప్రకారం పౌష్టికాహారాలు అందించాలన్నారు. స్థానికంగా ఉండని హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ముష్రాఫ్,సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అవుతూ.. మొక్కలు నాటి వాటిని పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో ఏర్పాటు చేసిన 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 1500 మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారు. గిరిజన సంక్షేమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కౌసల్యదేవి, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, మండల ప్రత్యేక అధికారి సౌజన్య ఎంపీడీవో ఈగల భారతి, ఎంపీఓ పసరగొండ రవి, గిరిజన పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి జనార్ధన్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శీను, వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్వతగిరి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీ ఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఏ.భిక్షపతి అన్నారు. మండలంలోని కొంకపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల శనివారం ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హుస్సేన్, ఏపీఓ సుశీల్ కుమార్, ఐకేపీసి సి రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రధానో పాధ్యా యులు పాక రమేష్‌బాబు, వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మొక్కలు నాటడంతో సకాలంలో వర్షాలు పడతాయని ఎంపీఓ శ్రీధం రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జల్లి, ఎల్లాయిగూడెం గ్రామాలలో నిర్వహించిన వనమహోత్సవంలో ఎంపీఓ గ్రామ కార్యదర్శులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పేదలకు కూడు, గూడు కల్పించాలి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి
ఈ నెల 8న కలెక్టరేట్ ధర్నా

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులైన నిరుపేదలందరికీ కూడు, గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో గుడిసె వాసుల సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సుమారు రెండేండ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనిని అధికారులు గుర్తించి మౌలిక సదుపాయాలు కల్పించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. అరకొర సదుపాయాలతో గుడిసె వాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ భూమిలో దారిద్య రేఖకు దిగువన ఉన్న పేదలు గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి వారికి నివాస స్థలానికి హక్కు పత్రం ఇవ్వడమే కాకుండా ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గుడిసెవాసుల హక్కుల సాధన కోసం ఈ నెల 8న నిర్వహిస్తున్న శాంతియుత కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని గుడిసెవాసులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సోమ మల్లారెడ్డి, పొదిల్ల చిట్టిబాబు, అంబాల మురళి, గుడిసెవాసులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

65ఏండ్లు పైబడిన అంగన్వాడీ టీచర్లుకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ. లక్ష, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడీలకు అతితక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి వారి స్థానంలో కొత్తవారిని రిక్రూట్‌మెంట్ చేయడం సరైంది కాదన్నారు. 65ఏండ్లు దాటిన వారు అంగన్‌వాడీ సెంటర్లకు రావొద్దని అధికారులు వివరాలు సేకరిస్తున్నారని, జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేసి కొత్త జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల పెన్షన్‌పై ప్రభుత్వ ప్రకటన నిర్దిష్టంగా లేదని, ఆసరా పెన్షన్ ఇస్తామని చెప్పడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షలకు బీఆర్ఎస్ మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, భూక్య జంపన్ననాయక్, రైతు సంఘం, కేజీకేఎస్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు ఎండిగఫూర్, గుండెబోయిన రవిగౌడ్ రత్నం ప్రవీణ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరోజన, భాగ్యలక్ష్మి, ప్రేమకుమారి, వెంకటరమణ, సరిత, రమాదేవి, నిర్మల, రుక్మిణి, మంజుల, విజయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, రాజేందర్, డీవైఎఫ్ఐ నాయకులు కలవల రవీందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



నాసిరకంగా ఉంటే టెండర్లు రద్దు చేస్తాం

ఏపీఓ వసంతరావు

నవతెలంగాణ ఏటూరునాగారం (ఐటీడీఏ)

గురుకులాల్లోని విద్యార్థులకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు, ఆహార పదార్థాలు నాసి రకంగా ఉంటే టెండర్లను రద్దు చేస్తామని ఐటీడీఏ ఏపీఓ వసంతరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో వరంగల్ రీజియన్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, యాకుబ్‌పుర, నర్సంపేట, ఎంసీపల్లి, సైనిక్ స్కూల్ అశోక్ నగర్, పర్వతగిరి, జనగాం, పాలకుర్తి మండలాల్లో ఉన్న గురుకుల పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు మటన్, చికెన్, కోడిగుడ్లు, కూరగాయలకు టెండర్లను ఆహ్వానించారు. అయితే శనివారం ఏటూరునాగారం ఐటీడీఏలో టెండర్ల ఓపెన్ చేసి కాంట్రాక్టర్లకు వస్తువుల సరఫరాను అప్పగించారు. ఈసందర్భంగా ఏపీఓ మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్లు నాణ్యమైన వస్తువులను తీసుకోవాలని, స్టాక్ వచ్చినప్పుడు కచ్చితంగా తనిఖీలు చేసి స్టోర్ బుక్‌లో ఎంటర్ చేసి నిల్వలు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌సీఓ వెంకన్న, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, హన్మకొండ, వరంగల్ ఏఓలు పరశురాం, రమేష్‌లు పాల్గొన్నారు.



వసూల్ రాజుల అరెస్ట్

నవతెలంగాణ-వెంకటాపురం

రాత్రి సమయాల్లో దారి కాచి లారీలను నిలిపి వసూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు వసూల్ రాజులను అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషనులో సీఐ బండారి కుమార్, ఎస్సై కె.తిరుపతిరావుతో కలసి శనివారం వివరాలు వెల్లడించారు.ఈ నెల 1వ తేదీన ఛత్తీస్ గడ్ రాష్ట్రం పామేడ్ నుంచి జగదల్‌పూర్ మార్కెట్‌కు లారీలో విప్ప పువ్వు, బియ్యం తరలిస్తున్నారు.ఆ లారీని వెంకటాపురం మండలం రామచంద్రాపురం ఆంజనేయ స్వామి గుడి సమీపంలో వెంగళరావుపేట గ్రామానికి చెందిన రామ్‌కుమార్, నవీన్, ఎస్సీ మర్రిగూడెం గ్రామానికి చెందిన మనోజ్ అనే ముగ్గురు వ్యక్తులురాత్రి 11గంటల సమయంలో లారీ ఆపి ప్రెస్ లోగోతో డ్రైవర్ కష్ణను లారీ దిగి రావాలని బెదిరించారని వివరించారు. లారీ డ్రైవర్ జేబులోని రూ.40 వేలు లాక్కున్నారని తెలిపారు. శనివారం ఉదయం ముగ్గురు వ్యక్తులు 3గంటల సమయంలో రామ్‌కుమార్ ఇంటి వద్ద సమావేశమై ఇసుకలారీలను, కాంట్రాక్టర్లను రిపోర్టర్ పేరు చెప్పి బెదిరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించారు. ముగ్గురు వ్యక్తులు నేరాన్ని అంగికరించగా వారి వద్ద నుండి రూ.32 వేలు, ప్రెస్‌లోగోను స్వాధీనం చేసుకోని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపిచినట్లు తెలిపారు.



పొంచివున్న ప్రమాదం

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని ఆరుగుంటపల్లి గ్రామంలో ఆరు నెలల క్రితం మండల పరిషత్ నిధులతో నడి ఊరు మధ్యలో అంగన్వాడి సెంటర్ పక్కన మంచినీటి బోర్ తీశారు. ఆరు నెలలు గడుస్తున్నా సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, బోర్ చుట్టూ కంకర తో గోతిని పూడ్చకపోవడంతో చిన్నపిల్లలు గోతిలో పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం జులై 07, 2024
www.navatelangana.com

కేసీఆర్ పగటి కలలు మానాలి : కూరపాటి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం రాష్ట్రంలో కుటుంబ పాలన సాగించి రాష్ట్రఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్న చేసి అప్పుల ఊబిలో దించి అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతల కేసీఆర్ పగటి కలలుకనడం మానుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోకార్పొరేట్ విద్యా సంస్థల కొమ్ముకాసి పేద ప్రజల విద్య,వైద్యరంగాలను విధ్వంసం చేసిందన్నారు. గ్రామ పంచాయతీలను భ్రష్టుపట్టించి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రభుత్వ భూములను ఆక్రమించి, ప్రజాధనాన్ని దోచుకొని రాష్ట్రానికి ఏడు లక్షల 50 వేల కోట్లరూపాయల అప్పు మిగిల్చి తిరిగి కోల్కోలేని విధంగా అప్పుల ఊబిలో దించి మళ్లీ తానేవస్తున్నానని ఉత్తర ప్రగల్భాలు పలకడం వింతగా ఉందన్నారు. అనేక అవినీతి కుంభకోణాలకు పాల్పడ్డారని న్యాయ విచారణ జరుగుతున్న సందర్భంలో ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం ఉన్నా కిమ్మనకుండా విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించు కోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ప్రజల సొమ్మును దోచుకున్న ప్రతి రాజకీయ నాయకునికి తగిన శిక్ష విధించకుంటే మునుముందు ప్రజాస్వామ్యం మనుగడ ప్రశ్నార్థక మవుతుందని అందుకే గత ప్రభుత్వంలో అవినీతిపరులైన రాజకీయ నాయకులను అధికారులను చట్టరీత్య శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పూలే ఆశయసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్, ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్‌ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, వాసు, నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ రేబిస్ వ్యాక్సిన్స్ పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవంను పురస్కరించుకొని శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 16 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్‌వాక్సిన్‌లను వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమేష్ బాబు, పశుమిత్ర రమాదేవి, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-పరకాల

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటితే భవిష్యత్ తరాల వారికి జీవన సమతుల్యాన్ని కాపాడిన వారవుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం వన మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మండలం ప్రత్యేక అధికారిగా రాజేందర్

నవతెలంగాణ-ఆత్మకూరు

2019 సాధారణ ఎన్నికలలో ఎన్నికైన ఆత్మకూరు ఎంపీపీ, ఎంపీటీసీ ల కాల పరిమితి జులై 4 2024 తో ముగియడంతో పాలనా వ్యవస్థ సాఫీగా సాగడానికి హనుమకొండ కలెక్టర్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఇందులో భాగంగా ఆత్మకూరు మండలం ప్రత్యేక అధికారిగా హనుమకొండ నోడల్ ఆఫీసర్ డి.రాజేందర్ నియమించారు.

సామూహిక నిధి రూ. 60 వేలు అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని వసంతాపూర్ బాపూజీ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు అంకుష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సంఘం నుండి మంజూరైన సామూహిక నిధి రూ 60వేలు నామినీకి శనివారం సమితి అధ్యక్షుడు ఎండి.ఉస్మాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ప్రేమ్ సాగర్, పాలకవర్గ సభ్యులు మల్లాజి, పాపారావు, బాపూరావు, విద్యాసాగర్, అమరేందర్, విజయ్ రావు, రాజేశ్వర్, లింగమూర్తి, సతీష్ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్రవ్యాప్తంగా 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను ఇంజనీరింగ్ కోర్సులో అడ్మిషన్ కోసం కౌన్సెలింగ్ శనివారం నుండి ప్రారంభమైంది. ఇంజనీరింగ్ కోర్సులు అడ్మిషన్ కోసం విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కోసం హాజరయ్యే విద్యార్థులు ఎంసెట్ ర్యాంక్ సర్టిఫికెట్, కులం, ఆదాయం ఇంటర్, ఎస్ఎస్‌సీఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తీసుకొని రావాలని సూచించారు. ఈ మేరకు శనివారం విద్యార్థికి వెరిఫికేషన్ సర్టిఫికెట్ను ప్రిన్సిపల్ జ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ రమ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ వెంకటనారాయణ

నవతెలంగాణ-పరకాల

మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా డాక్టర్ కే వెంకటనారాయణ పదవి బాధ్యతలు శనివారం చేపట్టారు .ఈ సందర్భంగా మండల ప్రజాపరిష త్ అధికారులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రత్యే క అధికారిగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ కార్యాలయ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధుల సహకారంతో మండల పరిషత్ అభివద్ధికి నావంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. కార్యాలయ ప్రాంగణంలో వనమోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, కార్యాలయ పరిశీలకులు శైలశ్రీ, ఏపీవో ఇందిరా, సిబ్బంది రజనీకాంత్ ,సుమలత ,నాగరాజు, రిజ్వాన, బీక్షపతి పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-శాయంపేట

పంటపొలాల్లో రోజురోజుకు పెరుగుతున్న తెగుళ్ల నివారణకు రసాయనిక ఎరువుల వినియోగించడం వల్ల రైతులపై ఆర్థిక భారం పెరుగుతుందని, సేంద్రియ ఎరువులతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని ఫీల్డ్ ఫెసిలిటర్ కుక్కల కల్పన అన్నారు. మండల కేంద్రంలో శనివారం ప్రజ్వల్ ఎఫ్‌పిసిఎల్, బిసిఐ, హెచ్ ఎం ప్రాజెక్టు రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసిరిమల్లె రమా దేవి, నాలిక బిక్షపతి, శంకర్,అనిల్,అనిత,రాజు, రాజేష్, భారత, రాజమౌళి పాల్గొన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీలతో రైతులకు తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



గ్రానైట్ ఫ్యాక్టరీలోంఓ లారీలో గ్రానైట్ డస్ట్ తరలిస్తుండగా, డోర్ ఊడిపోయి మొత్తం రోడ్డు మీద పడిపోయింది. అర కిలోమీటర్ డస్ట్ పడిపోవడంతో, అటు వైపు వెళ్లే రైతులు, కూలీలను తరలించే ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి ఓ జేసీబీ వచ్చి డస్ట్‌ను తొలగించింది. లారీ ఎవరిదో, ఆ జేసీబీ ఎవరిదో తెలియదు. ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతున్నా, అడిగే వారే లేకుండా పోయారు. యాజమాన్యాలను అడిగితే పట్టించుకోవడం లేదు. కేవలం రైతుల ఎడ్లబండ్ల బాటను వెడల్పు చేసి, భారీ వాహనాలను నడిపిస్తున్న గ్రానైట్ యజమానులు నెలనెలా రెండున్నర లక్షల రూపాయలు రోడ్డు మరమ్మతులకు ఉపయోగిస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారు.

అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

- ఏకశిల పార్కులో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం
- పదవీ విరమణ ఫలాలు పెంచాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి ఈనెల 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్ కు రూ.2 లక్షలు, హెల్పర్స్‌కు రూ.1 లక్ష చెల్లించి వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బాలసముద్రం ఏకశిలా పార్కు వద్ద శనివారం ప్రారంభించిన రిలే నిరాహార దీక్షలను రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 65 ఏళ్ల పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ 10వేల మంది పనిచేస్తున్నాని వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలన్నారు. 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్‌లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.2 లక్షలు హెల్పర్స్‌కు రూ.1లక్ష పెంచుతామని, పెన్షన్ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీఇచ్చింది.

అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి, ఐసీడీఎస్ అధికారుల దష్టికి అనేకసార్లు తీసుకువచ్చినా ఏ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. పైగా రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా, ఏకపక్షంగా అతితక్కువ డబ్బులు చెల్లించి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను జులై 24 తర్వాత ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు తీవ్రంగా నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఐసిడిఎస్ టీచర్‌లు, హెల్పర్ల సమస్యలపై రాష్ట్ర అధికారులు, మంత్రి సీతక్క కూడా సానుకూలంగా స్పందించడంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెరుగుతాయని, వీఆర్ఎస్ సౌకర్యం వస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తు న్న ఈ సందర్భంలో మళ్లీ పాత జీవో నెం.10 ప్రకారం అతి తక్కువ డబ్బులు చెల్లించి జూలై 24 తర్వాత ఇంటికి పంపిస్తామని నిర్ణయం చేయడం అంటే టీచర్స్ ,హెల్పర్స్ ను మోసం చేయడం తప్ప మరొకటి కాదనీ రమేష్ అన్నా రు.

ఈ రిలే నిరాహార దీక్షలోయూనియన్ నాయకులు కె రమాదేవి, కె.జమున, ఆర్.సరోజన, కె కౌసల్యాజి ఉమామహేశ్వరి, పి.సుగుణ, రాజమ్మ, బుచ్చమ్మ, ఎం.సుగుణ, పి.లక్ష్మి పి.వెంకటమ్మలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు నాణ్యమైన విద్యకోసం అనేకమంది ఎస్సీ, ఎస్టీ దళిత వెనుకబడిన తరగతులకు సంబంధించిన తల్లిదండ్రులు ఎంతోఆశతో పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాలలకు పంపుతారు, కానీ వారి ఆశయాలు నెరవేరడం లేదనన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలు ప్రారంభంలో అనేక రకాల రాయితీల పేరుతో తల్లిదండ్రులని ఆకర్శితులను చేస్తూ ప్రతీ ఏడాది జూన్ మాసం ప్రారంభంలో అడ్మి షన్స్ వ్యాపారానికి తమకు తగినంత విద్యార్థులని తమ స్కూళ్లలో చేర్చుకుంటు న్నారన్నారు. ఆ తర్వాత ఫీజుల పేరుతో ప్రతి యజ మాన్యం తల్లిదండ్రులని మానసికంగా, పిల్లలను శారీ రకంగా ఇబ్బందులకు మొండివైఖరిని అవలంభిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు ప్ర భుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లినావారిపై ఎలాంటి చర్యలుచేపట్టడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్ఆర్, షైనీ, తేజస్వి, గ్రీన్‌వుడ్, నారాయణ, చైతన్య వంటి స్కూళ్లలో ఫీజులు బకాయిలు ఉన్నాయని సంవత్సరాల తరబడి తల్లిదండ్రులను అడగకుండా అడిగినా తల్లిదండ్రులు కరోనా సమయం లాంటి పరిస్థితుల్లో రోజువారి పనిదొరకక, ప్రైవేటు ఉద్యోగాలు లేకఇబ్బందులకు గురైనపరిస్థితి. ప్రభుత్వమే కరోనా సమయంలో ఫీజులు తల్లిదండ్రుల దగ్గర మినహాయించినాకూడా ఎస్ఆర్ యజమాన్యం ఫీజుల బకాయిలు చెల్లిస్తేనే మళ్లీ పాఠశాలకి అనుమతిస్తామని అలాగే పదవ తరగతి అయిపోయిన విద్యార్థులకు టిసి ఇవ్వకపోవడం వల్ల పైచదువులకు అనేక రకాల ఆటంకాలకు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న యాజమాన్య వైఫల్యాలు అలాగే దౌర్జన్యంగా దళిత పిల్లలకు భారమవుతున్న నోట్‌బుక్స్, బెల్టు షూస్, డ్రెస్సులు అమ్ముతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని పిల్లల భవిష్యత్‌కి ఆటంకం కలవకుండా విద్యాశాఖ అధికారి సహాయ సహకారాలు అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక సదయ్య పాల్గొన్నారు.

శిథిలావస్థలో కోతులనడుమ ప్రైమరీ పాఠశాల



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలము లోని కోతుల నడుమ గ్రామ ప్రైమరీ పాఠశాల శిథిలావ స్థలో ఉంది. అందులో 18 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పెచ్చులు ఊడిపోయి, గచ్చు మొత్తం లేచి శిథిలావస్థలో ఉంది. ఈ విషయంపై ఎంఈఓ రవీందర్‌ను వివరణ కోరగా, రెండు రోజుల్లో ఉన్నతాధికారుల దృష్టి తీసుకువెళ్లి పనులు చేస్తానని తెలిపారు.

బ్యాంకు మేనేజర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో కార్పొరేషన్ బ్యాంకు శాఖ కు నూతన మేనేజర్ గా నాగమల్లేశ్వర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మేనేజర్ నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు మేనేజర్ నాగ మల్లేశ్వర్ రావు మాట్లాడుతూ నీరుకుళ్ళ గ్రామశాఖలో రైతులు, మహిళా సంఘాలు, ఖాతాదారులకు రుణం పొందాలనుకునే అన్నదాతలు సులభంగా రుణాలు పొందేందుకు యూనియన్ బ్యాంక్ డిజిటల్ కిసాన్ క్రెడిట్ కార్డు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని దీంతో రైతులకు సులభంగా రుణాలు పొందవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో అర్షం రాజేందర్, అర్షం రాజ్ కుమార్, అర్షం సతీష్, పోనుగోటి కోటి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రణయన్న : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి దాస్యం ప్రణయ్‌భాస్కర్ అన్న అని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. 10 డివిజన్ ఆనంద్ నగర్‌లో నాయకులు పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి, వర్ధంతి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసేందుకు ప్రణయ్ అన్న స్ఫూర్తితో రాజకీయాల్లోకి రావడం జరిగింది అని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన యోధుడు ప్రణయన్న అని కొనియాడారు. ప్రణయన్న స్ఫూర్తితో తెలంగాణ కోసం కొట్లాడమని అన్నారు. నిత్యం ప్రజాసేవలో కొనసాగుతూ , ప్రజల తరపున పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు ఖలీల్, నాయిమోద్దీన్, రఘు, వరుణ్, హరికష్ణ, శోభన్, గోపి, రామ కష్ణ, తస్లిమ్, కాలనీ వాసులు నర్సయ్య, సుబ్బారావు, యాకుబ్ పాల్గొన్నారు.

తెలంగాణ ధిక్కారస్వరం ప్రణయ్ భాస్కర్

జై తెలంగాణ అనే నినాదాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాలకులు నిషేధిస్తే నిండు సభలో జై తెలంగాణ నినాదాలు చేసి తెలంగాణవాదాన్ని ఆంధ్ర పాలకులకు చాటి చెప్పిన మహనేత, మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ అని ఆయన కుమారుడు జీడబ్ల్యుఎంసీ 60వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా శనివారం హనుమకొండ మాజీ మంత్రి ప్రణయ్ భాస్కర్ అభిమానులతో కలిసి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగరంలోని కుమార్ పల్లి మార్కెట్, డబ్బాలు, శాయంపేట, హనుమకొండ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో అభినవ భాస్కర్ పాల్గొని అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణయ్ భాస్కర్ యాదిలో ఐదుగురు విద్యార్థులకు రూ.40వేల విలువ చేసే సైకిళ్లను అభినవ భాస్కర్ అందించారు. అనంతరం ప్రణయ్ భాస్కర్ ప్రస్థానంపై యువ రచయిత బిఆర్ఎస్వి నేత పిన్నింటి విజయ్ కుమార్ రాసిన 'జనహదయనేత ప్రణయ్ భాస్కరుడు' అనే శీర్షికను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయన సతీమణి సబిత భాస్కర్, కుటుంబ సభ్యులు, వడ్డేపల్లి గ్రామ వాసులు, ప్రణయ్ భాస్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్ల పంపిణీ

ఎన్జీవోస్ కాలనీ : రాష్ట్ర మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా శనివారం కాజీపేట లోని హౌస్ ఆఫ్ జాయ్ మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్, 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, నార్ల గిరి రమేష్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, మహమ్మద్ సోని పాలడుగుల శివ, మర్యాల కష్ణ, నయీమ్ జుబేర్, తడమల్ల వేణు, మహమూద్, దువ్వ నరేష్ ఎస్డి సర్వర్, రాబోట్, సునంద్‌లు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నయీంనగర్



తలాసీమియా బాధితులను కాపాడేందుకు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ అభినవ భాస్కర్, హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి విచ్చేసి దాస్యం ప్రణయ్‌భాస్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన వరంగల్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్మణీయంగా నిలిచిపోయిన ప్రజా నాయకుడు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ అని, జిల్లా అభివద్ధి కోసం, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం అహర్నిశలు కృషిచేశారని, అదే విధంగా ఆ రోజుల్లో కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేసి ప్రత్యేక గుర్తింపు, ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు. తలాసీమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రక్తదాన శిబిరం లో రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ తహర్ మసూద్, దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు ఐతరాజుల నరేష్, అభిమానులు, రక్తదాతహాలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డీసీసీఅధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూజగ్జీవన్ రామ్ భారత పార్లమెంట్ లో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రహిమున్నీసాబేగం,టిపిసిసి కార్యదర్శి ఈవి.శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, డాక్టర్ పులి అనిల్‌కుమార్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, ఎ.నాగరాజు, స్వామి చరణ్, డాక్టర్ పి.రామకష్ణ, జిల్లా ఐఎన్‌టిసి చైర్మన్ కూర వెంకట్, నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్, బండారి జనార్ధన్ గౌడ్, మొహమ్మద్ అంకుష్, సయ్యద్ అజ్గర్, మహమ్మద్ ఖుర్షీద్, నల్ల సత్యనారాయణ, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

టీఎస్‌ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

హన్మకొండ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా అధ్వర్యంలో శనివారం అంబేద్కర్ జంక్షన్లో జగ్జీవన్ రామ్ వర్ధంతినీ పురస్కరించుకొని పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జన్ను సంజీవ్, మంద రాజశేఖర్, హన్మకొండ మండల అధ్యక్షులు తీగల సుధన్ గినారపు అనిల్, కుమార్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : డాక్టరు బాబు జగ్జీవన్ రావు వర్ధంతి వేడుకలు మండలంలోని పులుకుర్తిలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళిమాదిగ, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గోవిందు అశోక్ , పిఎసిఎస్ డైరెక్టర్ ఈదునూరి సంతోష స్వామి, గోవిందు ఆదామ్, కుంటపల్లి రాజు, నాగేష్, రాంబాబు, నవీన్, రాజు, బిక్షపతి, విజయవర్ధన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పరకాల : దేశ సంస్కృతికి ఆదర్శం మాజీ దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,విగ్రహ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొచ్చు అనంత్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో మాజీ దేశ ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రావు వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాంబయ్య, మాజీ సర్పంచ్ శనగరపు సమ్మయ్య, ఈర్ల చిన్ని, కొడపక రాజన్న, కుమార్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : ఆది జాంబవ అరుంధతీయ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డీజిల్ కాలనీ చౌరస్తాలో సంఘం జాయింట్ కన్వీనర్ రామగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి మనోహర్ పసునూరి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ పెల్లి సింగారావు, వనపాకుల రాజేందర్, కాంపెల్లి లక్ష్మణ్, కొండ తిరుపతి, పొలిమేర గోపి, నదునూరి రాజా లక్ష్మణ్, నదునూరి హరిప్రసాద్, నద్దునూరి చిన్న, జిమ్ సుమన్ మచ్చ బాబురావు తదితరులు పాల్గొని జగ్జీవన్ రామ్ కి పూలమాలవేసి నివాళులర్పించారు.

అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో అంగన్ వాడి టీచర్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవి విరమణ పొందిన వి.వెంకట నర్సమ్మ, డి.విజయ, హైమావతి అంగన్ వాడి టీచర్లకు శనివారం అంగన్ వాడి కేంద్రం-2లో అంగన్ వాడీల మండల సూపర్ వైజర్ సరస్వతి, తోటి అంగన్ వాడి టీచర్లు, బాలమ్మ, జయప్రద, వెంకట నారమ్మ, ఓదెల లక్ష్మీ, రేపాల అరుణ, శీలం ధనలక్ష్మిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా 42 సంవత్సరాలు చిన్నారులకు సేవలందించి, పదవి విరమణ పొందిన టీచర్లకు సూపర్ వైజర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని సూరారం ఎంపీటీసీ మడక తిరుమల-ప్రతాపరెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శని వారం ఘనంగా శాలువాతో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా సూరారం ఎంపీటీసీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎంపీటీసీ పదవీకాలం ముగిసిపోవడంతో వారిని ఘనంగా సన్మానించినట్టు వారి తెలిపారు ఇకముందు కూడా ప్రజాసేవలో ఉండి ప్రజలకు అభివృద్ధి చేయాలని వారు కోరారు ప్రజలకు సేవ చేయాలంటే పదవీ ముఖ్యం కాదని సేవ ముఖ్యమని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, మాజీ సర్పంచ్ సుక్క మల్లయ్య సీనియర్ నాయకులు ఎల్లంకి రవీందర్, చిన్నోల రాములు, మాజీ సహకార బ్యాంకు డైరెక్టర్ ములుకల్ల రమేష్‌రెడ్డి, ములుకల్ల శ్రీనివాస్, ఓడేటి రాజిరెడ్డి, ఓడేటి లచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్న మహేష్ రెడ్డి, ముల్కల సాంబశివారెడ్డి, చల్ల మహేష్, నలుమాసుల రామ్మూర్తి, నలుమాసుల రాజలింగం, తిరుపతి, సంధ్య, సారక్క, సాంబం, కావిటి సమ్మయ్య, నగునూరి రాజబాబు, ములకల్ల రవి, రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్‌లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి

కాటారం బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌లు, కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని కాటారం బీఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా పెన్షన్స్,రేషన్ కార్డుల ఊసెత్తక పోవడంతో అర్హులైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ఉన్నవారికే ఇస్తామని చెప్పడంతో కార్డులు లేని వాళ్లు ఆపథకాలను నిరుపేదలు లబ్ధిపొందలేకపోతున్నారన్నారు. రేషన్ కార్డులు లేని వాళ్లు కూడా ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు, రేషన్ కార్డు, పెన్షన్స్ కోసం గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గత ఆరు సంవత్సరాల క్రితం మీ-సేవా కేంద్రలో కూడా అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకోడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, వితంతు, వికలాంగుల, వృద్ధాప్య పెన్షన్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ప్రభుత్వం వాటి గురించి స్పందించకపోవడంతో అర్హులైన చాలా మంది లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే పెన్షన్స్, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించాలని కోరారు.

యాదవ సంఘం నూతన కమిటీల ఎన్నిక


నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని ఆన్సాన్ పల్లి, నాచారం గ్రామాల్లో అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీలను శనివారం నియామకం చేసినట్లుగా కాటారం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి యాదవ్ తెలిపారు. ఆన్సాన్ పల్లి గ్రామ అధ్యక్షుడుగా నానువాల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా ముత్యాల రాజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జంగ రవితేజ యాదవ్, కార్యదర్శిగా కోడారి కొమురయ్య యాదవ్, కోశాధికారిగా ముత్యాల రాంబాబు యాదవ్, నాచారం గ్రామ అధ్యక్షుడిగా భూషనవేని సంపత్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా పొలవేని భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా దుంద్ర వినోద్ యాదవ్, కార్యదర్శిగా కాసాని కుమార్ యాదవ్, కోశాధికారిగా కాశాని మహేందర్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో యాదవులు ఐక్యత చాటి, యాదవుల నుంచి ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడుగా యాదండ్ల రామన్న యాదవ్, డివిజన్ సహాయ కార్యదర్శి కోడారి చినమల్లయ్యయాదవ్, అప్పల భూమేస్ యాదవ్, మొగిలి రాజ్ కుమార్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

ఇసుక లారీలతో.. ప్రజలకు ఇబ్బందులు


నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ఇసుక లారీలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎవరు పట్టించుకోవడంలేదని మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం, పలుగుల, పూసుకుపల్లి, మద్దులపల్లి, ఇప్పల బోరు కుంట్లం, కాలేశ్వరం నుండి పలుగుల వరకు ఇసుక లారీలు ట్రాఫిక్ జామ్ కావడంతో ఈ ప్రాంతాల ప్రజలు బయటకు రావాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పాఠశాల సమయం వేళలో విద్యార్థులకు ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఎవరు పట్టించుకోడులేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాఫిక్ జామ్ అరికట్టాలని కోరుతున్నారు.

తాజా మాజీ ఎంపీటీసీ రావుల కల్పనమొగిలికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్ రావు



ఇటీవల పదవి విరమణ పొందిన మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు-2 రావుల కల్పన మొగిలికి శనివారం గ్రామస్తులు పాత గ్రామ పంచాయతీ ఆవరణలో వైభవంగా వీడ్కోలు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పూలమాల, శాలువాతో సత్కరించారు. ఐదేళ్లలో ఆమె గ్రామ ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధిపై ప్రశంసలు కురిపించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రామిడి గట్టయ్య, అక్కపాక సమ్మయ్య, ఆర్ని సత్యనారాయణ, రామిడి మొగిలి, గంప సంపత్, బలజ భూషణంలు పాల్గొన్నారు.

మహబూబాబా బాద్ జిల్లా ఎస్పీకి సన్మానం

నవతెలంగాణ-గణపురం



మహబూబ్ బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌ను శనివారం గణపురం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో గుర్రం తిరుపతి గౌడ్, సుధీర్, హేమంత్, కొయ్యల రాహుల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కాలేజి భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఐటిఐ కాలేజి భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శనివారం కాటారం మండలం గంగారం గ్రామంలో ఐటిఐ కాలేజి నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ పరి శీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గంగారం గ్రామంలోని కేజీవిబి పాఠశాలకు ఆనుకొని 7 ఎకరాల స్థలాన్ని ఐటిఐ కాలేజి నిర్మాణానికి కేటాయించడం జరిగిందని తెలిపారు. గతంలో టెండర్లు పిలువగా ఒక గుత్తేదారు నిర్మాణ పనులు దక్కించుకోవడం జరిగిందని, కాని ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టలేదని అధికారులు తెలుపగా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, లేదంటే గుత్తే దారు కాంట్రాక్టు రద్దు చేసి మరొకరికి కేటాయిస్తామని తెలిపారు. స్థలం అన్యాక్రాంతం కాకుండా స్థలం చుట్టూ కంచె వేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఐటిఐ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి



● బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని నిలిపివేయాలి

● ఎఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-కోల్ బెల్ట్ :

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గు బ్లాకల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను ఏఐటియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలంపాట పేరుతో కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టకుండా తెలంగాణ బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పొందుతున్నారని, వేలంపాట ద్వారా సింగరేణికి నష్టం జరిగే ప్రమాదం ఉందని, అదే జరిగితే వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని, సంస్థ ద్వారా కార్మికులు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్ల రూపాయలు టాక్స్ రూపంలో చెల్లిస్తున్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. సంస్థ ద్వారా వేలాది కోట్ల రూపాయలు కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు టాక్స్ కడుతున్నారన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని శ్రావణ పల్లి బొగ్గు బ్లాకును సింగరేణికే కేటాయించాలని కోరారు. మన రాష్ట్రానికి అవసరమైన కరెంటు ఉత్పత్తి చేయడం కోసం బొగ్గు ఉత్పత్తిని ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, మన వద్ద ఉన్న బొగ్గును మనమే వాడుకునే విధంగా ఇక్కడున్న బొగ్గును సింగరేణి సంస్థ ఉత్పత్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కన్నతల్లి లాంటి సింగరేణి ప్రైవేట్ పరం చేస్తుంటే సహించేది లేదని, అన్ని పార్టీలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు, అంబేద్కర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఇప్పటికే ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈరోజు జీఎం కార్యాలయం ముందు రిలే దీక్షలు చేయడం జరుగుతుందని, ఈనెల 12 వరకు ఈరిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు కలసి వచ్చి మన సింగరేణి సంస్థను మనమే రక్షించుకోవాలని రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, విజేందర్, చంద్రమౌళి, జి.శ్రీనివాస్, క్యాథరాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం కాటారం పోలిసు స్టేషన్ ఆవరణలో కాటారం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో యువత డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉండాలని, అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంజాయి సేవించే వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకొంటాయన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరం అయ్యాయని, వ్యసనాలకు బానిసలుగా కారాదన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ మంచిపేరు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత భయంకరమైన వ్యసనం అని, దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని ఎస్పి గారు పేర్కొన్నారు. డ్రగ్స్ తో విచక్షణ కోల్పోతారని, ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియదని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, యువత ఎక్కువగా మత్తుకు బానిస అవుతున్నట్టు తమ దష్టికి వచ్చిందని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే ప్రజలు, స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. గంజాయి రవాణా, గంజాయి సేవించే వారిపై పటిష్ట నిఘా ఉంటుందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు. అంతకు ముందు నూతన సాంకేతిక పరిజ్ఞానం(సీఈఐఆర్)తో కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోగొట్టుకున్న 11 ఫోన్లను బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై లు అభినవ్, నరేష్, మహేందర్, హరీ శంకర్, చక్రపాణి, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులకు కౌన్సెలింగ్



నవతెలంగాణ -కోల్ బెల్ట్:

సింగరేణిలో పనిచేస్తూ విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులకు శనివారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైన్స్ రెస్క్యూస్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత మూడు సంవత్సరాల్లో కనీసం వంద మాస్టర్లు కూడా పూర్తి చేయని 69 మంది ఉద్యోగులకు కౌన్సిలింగ్‌కు హాజరు అవ్వాలని ఆదేశాలు జారీ చేయగా 26 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గైర్హాజరు కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఉద్యోగం యొక్క ప్రాముఖ్యతను, కుటుంబ పోషణను, ఆర్థిక విలువలను వివరించారు. విధులకు తప్పనిసరిగా హాజరయ్యేలా ఉద్యోగి కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని, చెడు వ్యసనాలకు బానిస అయితే డాక్టర్ల సహాయం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్‌లు ఎస్ఓటు జీఎం వెంకట్ రామ్‌రెడ్డి, ఎజియం ఎస్.జ్యోతి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, డివై పిఎం శ్యాంప్రసాద్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంజీవరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రతిభ, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు ఎం.విజేందర్ (ఏఐటీయూసీ), ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు జోగ బుచ్చయ్య (ఐఎన్‌టీయూసీ) ఏరియాలోని అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

మంథని ప్రజలకు నేర చరిత్రను పరిచయం చేసిందే పుట్ట మధు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మంథని ప్రజలకు నేర చరిత్రను పరిచయం చేసింది పుట్ట మధు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి అంగోత్ సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అలుబాక సుజాత, కాటారం మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు బందెల సత్యమ్మలు అన్నారు శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాసేవలో ప్రాణాలర్పించిన శ్రీపాదరావును విమర్శించే స్థాయి టిఆర్ఎస్ పార్టీ మంథని మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయికి లేదన్నారు. శ్రీధర్‌బాబు గీత బాయిని రాజకీయాల్లోకి తెచ్చారనే నిజాన్ని మరిచిపోయావని ప్రశ్నించారు మంథని నియోజకవర్గం ప్రజలకు నేర చరిత్రను పరిచయం చేసిన మీ నాయకుడు పుట్ట మదుకు వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. ప్రజల కోసం ప్రాణాలను పెంచిన మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఓ మహనీయుడే అన్నారు. మీ నాయకుడిని ప్రజలు ఒక్కసారికే తిరస్కరించిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో విద్యకు ప్రాధాన్యతనిస్తూ మాజీ స్పీకర్ శ్రీపాదరావు మంత్రి మంత్రి శ్రీధర్‌బాబు విద్యాసంస్థలు, కాలేజీలు ఏర్పాటు చేశారని దీంతోఎందరో విద్యార్థులు ఉన్నత విత్తనభ్యసించారన్నారు. నిస్వార్థ సేవకు మారుపేరైన శ్రీపాదరావు శ్రీధర్ బాబులను విమర్శించే హక్కు లేదని, మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణ మహిళా నాయకురాలు కుంభం పద్మ తదితరులు పాల్గొన్నారు.

మొరం అక్రమ రవాణాను అరికట్టాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం గాంధీనగర్ మైలారం గ్రామాల గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారని ఈ అక్రమ రవాణాను అరికట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల నాయకులు కుర్రి స్వామినాథన్, జిల్లా ఉపాధ్యక్షులు కోకిల జితేందర్ ఆధ్వర్యంలో శనివారం ఇంచార్జ్ తహసిల్దార్ భాస్కర్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైలారం గ్రామం గుట్ట నుండి గత కొన్ని రోజుల నుండి మైనింగ్, రెవిన్యూ పర్మీషన్ తీసుకోకుండా అక్రమార్కులు రాత్రింబవళ్లు గుట్టపై నుండి మొరాన్ని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇదంతా అధికారుల కనుసన్న లోనే జరుగుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మైలారం గుట్టపై నుండి మొరాన్ని తరలించకుండా గుట్టను, ప్రకృతిని కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు చెన్నూరి, నరసింహ, మండల కార్యదర్శి కండే సదయ్య, పసుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం.. మందుల పంపిణీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో శనివారం వంగ వెంకటమ్మ స్మారకార్థం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రముఖ సీనియర్ కంటి వైద్యుడు గుంటోజు వెంకన్న హాజరై సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వేద మెడికల్ షాప్ నిర్వాహకులు వెంకటేష్ అందించిన రూ.75 వేల ఆర్థిక సహాయంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి హైదరాబాద్ లయన్స్ క్లబ్ లో ఉచితంగా ఆపరేషన్ చేయించటం జరుగుతుందని వంగ కుమారస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మీనారాయణ, కిషన్, మర్రి కష్ణమూర్తి, తుల రాజయ్య , వంగ తిరుపతి , కొంపల్లి పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ వారుసుల జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ రాష్ట్ర 61 సంవత్సరాల గ్రామ రెవెన్యూ వారసుల సహాయకుల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా చెన్నపురి హరీష్, ఉపాధ్యక్షులుగా గడ్డం రమేష్ ప్రధానకార్యదర్శి గా భూతం రాజు కోశాధికారి గా చెన్నూరి కర్ణాకర్, జిల్లా కో కన్వీనర్ గా గంధం సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నపురి హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 20555 మంది వీఆర్వోలు ఉన్నారని తెలిపారు. ఇందులో 81,85 జీవో ప్రకారంగా 16758 మందిని రెగ్యులర్ చేసి ఉద్యాగాలు ఇచ్చారన్నారు. మిగిలిన 61 సంవత్సరాలు దాటినా 3797 మంది వీఆర్ఏల వారసులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని గత ప్రభుత్వం 81,85 జీవో జారీ చేసిందని, సర్కులర్ జారీ అయి సంవత్సర కాలం గడుస్తున్నా 61 సంవత్సరం దాటినా వీఆర్ఏ వారసులకు ఉద్యాగాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేదరి సతీష్, కుమార్, మేనకా, సాయి, భద్రయ్య రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్ రావు.



మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం విశ్వ హిందూ పరిషత్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లుగా వరంగల్ విశ్వ హిందూ అధ్యక్షుడు బెంబిరి దేవరావు, కార్యదర్శి నంద్యాల చందర్ బాబులు తెలిపారు. మండల అధ్యక్షుడుగా ఓల్లాల రమేష్, ఉపాధ్యక్షుడుగా జంబోజు రవీందర్, కార్యదర్శిగా లింగన్నపేట శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కుక్కడపు అశోక్, కోశాధికారిగా రిపాల హరీష్, కార్యవర్గ సభ్యులుగా చారి, మధుకర్, రాము, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నవీన్, సమ్మయ్య, రాజబాబు, సంపత్‌లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో వరంగల్ సహాయ కార్యదర్శి సోమనపల్లి అంకిరెడ్డి పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి 20.260 క్యూసెక్కుల నీరు చేరిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాలేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ కి శనివారం 20.260 క్యూసెక్కుల నీరు చేరడంతో అంతే మొత్తంలో దిగువకు వదిలిపెడుతున్నారు మహా రాష్ట్ర తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలతో పాటు బాబిలి గేట్లు ఎత్తివేయడంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి భారీగా ఇంట్లో 20.260 క్యూసెక్కు నీరు చేరడంతో 85 గేట్లు పూర్తిగా ఎత్తివేసి అంతే మొత్తంలో క్రిందికి వెళ్తున్నాయి. 100 లెవెల్ కాగా ప్రస్తుతం 89.30 లెవెల్ ఉన్న. పూర్తిస్థాయి 16.17 టీఎంసీలు కాగా బ్యారేజి కుంగడంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి 85 గేట్లని 8 గేట్లు పూర్తిగా ఎత్తివేశారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామ క్రీడాకారులకు గ్రామం మాజీ సర్పంచ్ భర్త కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య శనివారం క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారి నైపుణ్యాన్ని గుర్తించి క్రికెట్ కిట్‌లను ను పంపిణీ చేసినట్లు మునుమందు క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ : ఎంపీ డాక్టర్ కావ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలో కూనూర్ గ్రామానికి చెందిన పోతోజు రేవతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1.60 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు శనివారం హనుమకొండలోని క్యాంప్ ఆఫీస్‌లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు ఆర్థిక సాయన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం ధను ంజయ. తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు ప్రజాపీడిత పాలన

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదని ప్రజలను వేధిం చే పాలనని, రేవంత్‌రెడ్డి మార్క్ చూపించడం లేదని, ఏడు నెలలు గడిచి రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి మాజీ జడ్పీటీసి మారపాక రవి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజయ్య బాబు జగ్జీవన్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచినా సంక్షేమ, అభివద్ధి పథకాలకు ఒక్క పైసా ఇవ్వలేదని విమర్శించారు. గత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి రూ.230 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.270 కోట్లు కేటాయించిందన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామీణ అభివృద్ధి కుంటూపడుతుందన్నారు. గత సంవత్సరం ఒక్క మలేరియా పాజిటివ్ కేసు లేదని, ఇప్పుడు రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ జ్వరాలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ప్రభుత్వానికి రాబడి తగ్గలేదని, పన్నుల రూపంలో రూ.90 వేల కోట్లు వచ్చాయని, రూ.30 కోట్లు అప్పు తీసుకున్నారని, రూ.1లక్ష 20 వేల కోట్లు ఏపనులకు మంజూరు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచిన ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయడం దేవుడెరుగు, కనీసం గత ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు కూడా రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నియోజక వర్గ కో ఆర్డినేటర్లు సోమిరెడ్డి, మహేందర్ రెడ్డి జ్ ఉడుగుల భాగ్యలక్ష్మీ, కనకం గణేష్, ఏసుబాబు, దేవయ్య, చిరంజీవి, శ్రీనివాస్, ప్రసాద్ బాబు, మల్లేశం, అశోక్, గాదె రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం విదేశీ విద్యా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రంలోని అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువుల నిమిత్తం ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి బి.రవీందర్ శనివారం తెలిపారు. ఉన్నత చదువుల కోసం అమెరికా, న్యూజిలాండ్, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, కెనడా, లండన్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, సింగపూర్ వెళ్లే విద్యార్థులు ఈ పథకానికి అర్హులని, ఈ పథకం కింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి రూ.20లక్షల ఆర్థిక సహాయాన్ని రెండు విడతలుగా చెల్లిస్తారని, విమాన చార్జీలకు అదనంగా రూ.60 వేలు చెల్లిస్తారన్నారు. 35 ఏళ్లకు మించని విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించరాదని, కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు కలిగి ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు డిగ్రీలో 60 శాతంమార్కులు పొంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేందుకు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 60శాతం మార్కులుపొంది పిహెచ్‌డి చేయాలనుకునేవారు 2024 జనవరి నుండి 2024 జులై వరకు స్ప్రింగ్‌సీజన్‌లో ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ పొంది ఉండాలని, అవసరమైన ఇంగ్లీష్ పరీక్షల్లో ఏవేని రెండు పరీక్షలు తప్పనిసరిగా అర్హతసాధించి ఉండాలని వివరించారు. దరఖాస్తు చేసుకునేందుకు 2024 జులై 8 నుండి ఆగస్టు 7 వరకు అవకాశం ఉందని జిల్లాలోని మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. సంబంధిత ధృవీకరణ పత్రాలను **www.telanganaepass. cgg. gov.in** ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌చేసి జతపరిచిన రెండు సెట్ల దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయం జనగామలో 27 ఆగస్టు 24 లోపు అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో 9951933034, 9059679793 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

నవతెలంగాణ-జనగామ



గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ రఘు తెలిపారు. శనివారం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగామ పట్టణ శివారులోని కళ్లెంరోడ్డు వద్ద జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గుండె సాయితేజ, జనగామ పట్టణానికి చెందిన నంగునూరి ప్రేమ్‌లెస్లీ అనే ఇద్దరువ్యక్తులు అనుమా నాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు వారిని పట్టుకుని తనిఖీ చేయగా 150 గ్రాముల గంజాయి లభించడంతో సీజ్‌చేసినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో వారు గంజాయిని విక్రయిస్తున్నట్లు తెలియడంతో వారిని అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగించినా చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రఘుపతి, తిరుపతి, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ రాము పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట మండల ప్రాదేశిక సభ్యుల పదవీకాలం బుధవారంతో ముగియడంతో ప్రత్యేక అధికారిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎస్.శ్రీనివాస్ శనివారం అధనపు బా ధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ (ఎఫ్ఎసి) బి. అరవింద్ చౌదరి, సిబ్బంది ఎస్.అనురాధ, రఘు, కార్తీక్ తదితరులు మార్యదపూర్వకంగా కలసి ఆయనను సత్కరించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు మృతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నీలారపు ఎర్రయ్య (98) అనే స్వాతంత్ర్య సమరయోధుడు శనివారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, మాజీ కౌన్సిలర్ మూడత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఎర్రయ్య మతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

వడ్డెపల్లిలో పశువైద్యకేంద్రంలో రేబీస్ టీకాలు

నవతెలంగాణ-నయీంనగర్

ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డేపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఏర్పాటుచేసిన శిబిరం లో శనివారం ప్రాణాంతకమైన రాబీస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్ , జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటనారాయణ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ కె. వెంకటనారాయణ మాట్లాడుతూ మనుషుల నుండి జంతువులకు వ్యాధులు సంక్రమించకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 137 కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, జంతువుల రోగ నిర్ధారణ ప్రయోగశాల సహా య సంచాలకులు నాగమణి , వడ్డెపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమా ర్, సిబ్బంది రాకేష్, కొమురయ్య, యాదలక్ష్మి, ఆకేష్, వంశీ పాల్గొన్నారు.

పరకాల : ప్రపంచ జూనోసిస్ డే ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక పశు వైద్యశాలలో శనివారం పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు పశు వైద్యాధికారి డాక్టర్ బీ.వినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా రాయపర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేబిస్ వ్యాధి అనేది కుక్కల నుండి మనుషులకు వ్యాపిస్తుంది కాబట్టి ముందస్తుగా పెట్ ఓనర్స్ కచ్చితంగా ప్రతి సంవత్సరం పెంపుడు కుక్కలకు రెబిస్ టీకాలు వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కల్పన ,అశోక్ ,నందిని, రవీందర్ ,రమేష్, కుక్కల పెంపకం దారులు ,తదితరులు పాల్గొన్నారు.

సేవల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించవద్దు





- వైద్యాధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

పేదలకు సకాలంలో వైద్యం అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్యుల పనితీరును పర్యవేక్షించారు. హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బంది హాజరు తక్కువగా ఉండటంపై కారణాలు తెలుసుకున్నారు. నిరుపేదలకు సకాలంలో వైద్యమందే విధంగా డాక్టర్లు అందుబా టు లో ఉండాలని వైద్యాధికారులను జిల్లాకలెక్టర్ ఆ దేశించారు. వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండా లని నాణ్యమైన వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లోని దోబి,కిచెన్‌రూ ములను సందర్శించి డ్రైనేజీ పరిశీలించారు. అనంతరం ఆహార పదార్థాలను తనిఖీచేశారు. రోగులు కూర్చునేందుకు మరిన్ని కుర్చీలుఏర్పాటు చేయాలన్నారు. ఆక్సీజన్ ప్లాంట్‌ను సందర్శించి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. సిటీస్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ సేవలపై అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న 50 కెవి సామర్థ్యం ఉన్న జనరేటర్ స్థానంలో మెరుగైన విద్యుత్ సరఫరాకు 120కెవి సామర్థ్యం గల జనరేటర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. వాటర్‌ప్లాంట్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

పార్కింగ్ గురించి మాట్లాడుతూ ఎవ్వరికీ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ అత్యంత అవసరమని భద్రత మరింతపెంచాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, ఇన్చార్జి పర్యవేక్షకులు కేశవనాథ్, ఎమర్జెన్సీ నిర్వాహకులు భిక్షపతి, డాక్టర్లు వినయ్,నర్సింగ్ కళాశాల పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో సిటీస్కాన్ మిషన్ ఏర్పాటు చేయాలి





- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ-జనగామ

జనగామజిల్లా ఏరియా హాస్పిటల్‌లో సిటీస్కాన్ మిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. జనగామలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం కొరవడిందని తెలుసుకొని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లాకమిటీ బృందం ఆసుపత్రిలో పరిశీలించి రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇర్రి అహల్య మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రిలో రోగులకు సక్రమంగా వైద్యం దొరకడం లేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్త పరీక్షలు వెంటనే అందించకపోవడంతో చికిత్స ఆలస్యమవుతుండడంతో రోగులు, బంధువులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. హాస్పిటల్‌లో శరీరంలో రక్తం తక్కువగా ఉందని బ్లడ్ ఎక్కియాలని హాస్పిటల్‌కి వస్తే ఒకరోజు గడిచినా టెస్టులు చేసి బ్లడ్ ఎక్కించ లేదని, పేషెంట్ బంధువులు టెన్షన్ పడగా డాక్టర్ను కలిసి విషయం చెప్పగా స్పందించి టెస్టులు చేయించి బ్లడ్ ఎక్కిస్తామని చెప్పారన్నారు. జిల్లా ఆస్పత్రికి జిల్లాలోని పలు గ్రామాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం వస్తారని కానీ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ మిషన్ పాడైపోయి ఏడేళ్ల గడిచినా ఇంతవరకు స్కానింగ్ మిషన్ బాగుచేయించలేక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

ప్రైవేటు స్కానింగ్‌సెంటర్‌లలో వ్యాపారం మూడుపువ్వులుఆరుకాయలుగా సాగుతుందన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో రూ.3 వేలకు పైబడి డబ్బులు చెల్లించి స్కానింగ్ చేయించుకోలేక అనారోగ్యంపాలై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యులే ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని దీంతోసదరుడాక్టర్లు ఆసుపత్రిలో స్కానింగ్ రిపేర్‌కు సహకరించడం లేదన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో గతంలో అనేకసార్లు సిటీ స్కాన్ రిపేర్‌చేయాలని ఆందోళన చేసినప్పటికిని ఫలితం లేకుండా పోయిందన్నారు. త్వరలో సిటీ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి హాస్పిటల్ సూపరిండెంట్ కి మెమోరాండం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందించి రెండు నెలల్లో సిటీ స్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి, పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మి, కమిటీ సభ్యులు బూడిద అంజమ్మ, బండ రమా దేవి, బండ సౌందర్య, చింతల శ్రీలత, ఎస్ విజయ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడని, సామాజిక, న్యాయ పోరాట యోధుడని, అణగారిన వర్గాల పోరాట యోధుడని, విశిష్టమైన పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాదని, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా పనిచేసిన సమర్థ పరిపాలనాదక్షుడని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిద్దెంకి మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గహం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారని, దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సష్టించారని చెప్పారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 మరియు 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారని,

జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారని. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారుని, సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ....

స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం అతిథి గహం వద్ద ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిర, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడే కాకుండా మంచి పరిపాలన దక్షుడని, సామాజిక తత్వవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తు పాకుల రాములు, సీనియర్ నాయకులు నర్సింగరావు, మహిళా పట్టణ అధ్యక్షు రాలు జక్కులఅనిత, కట్ట కృష్ణ, పార్టీ మండల అధ్యక్షురాలు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి...

పాలకుర్తి : పేదల పెన్నిధి, అట్టడుగు వర్గాలకు ఆశాజ్యోతి గా బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నా రని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఎఐసిసి అధ్యక్షునిగా భారత ఉప ప్రధానిగా అఖండ భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ మాజీ అధ్యక్షులు చిలువేరు కష్ణమూర్తి, పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ ఈరవైన్ను గ్రామ పార్టీ అధ్యక్షులు బీర్రు సోమేశ్వర్, నాయకులు లోంక సురేష్, దేవేందర్, కత్తుల రాజు, పసలాది ఐలయ్య, రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలి

ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. కనీస మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆంజనేయులు వివిధడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పంట వేయకముందే పంటధరను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రకటించిన పంటల మద్దతులను సరిగా లేవని అన్నారు. వెంటనే వాటికి సవరించి కనీస మద్దతు ధర ప్రకటించాలి. గత ఏడాది నిర్ణయించిన గంటల ధరలు ఐదు ఏడు శాతం పెంచారని తెలియజేశారు. కూరగాయలతో పాటు పండ్లకుకూడా ధరలు నిర్ణయించి అమలు చేయాలి.పంటలకు కనీస మందుల ప్రకటించని పక్షంలో పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు మూడిక కొమురయ్య, నీరటి కొమరన్న ,పిన్నింటి సత్తన్న, ఎర్ర రవి , మంచాల బుచ్చన్న, మంచాలు రాజలింగం,మంచాల ఐలయ్యలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-నర్మెట్ట

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, వాటి వల్ల భూమిలోని లోపాలను తెలుసు కోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి గొనెల కన్నయ్య తెలి పారు. మండలంలోని వెల్దండ, అమ్మాపురం, కన్నబోయిన గూడెం గ్రామాలలో పర్యటించిన వ్యవసాయ విస్తిరణ అధికారి గోనెల కన్నయ్య మాట్లాడుతూ..భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమికి కావాల్సిన ఎరువులను మాత్రమే వాడి అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా హరిత, పచ్చిరొట్ట ఎరువులు, జీలుగ, జనుము, పిల్లిపెసర వంటివి వేసి భూమి సారాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. వానాకాలం సీజనకు ప్రతీ రైతు పచ్చిరొట్ట ఎరువులు వాడాలని ఆయన సూ చించారు. రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు దష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో నిడిగొండ సాయి ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. గుంపులు గుంపులుగా చేరి బాలుడిపైకి ఒక్కసారిగా వీధి కుక్క కాలును గట్టిగా కరిచింది. బాలుడి అరుపులు కేకలు విన్న స్థానికులు వెంటనే బయటికి వచ్చి చూడగా.. కుక్కలు చుట్టుముట్టి కనిపించాయి. వెంటనే రాళ్లతొ కొట్టి కుక్కలను తరిమేశారు. కాలుకు తీవ్రంగా గాయపడిన ఆ బాలుడిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వరుస దాడులతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పిల్లల్ని బయటకు పంపించాటానికే కాకుండా పెద్దోళ్ల కూడ ఒంటరిగా వెళ్లటానికి వణికిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ప్రపంచ జూనోసిస్ డే

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జూలై 6వ తేదీ 'ప్రపంచ జూనోసిస్ డే' ను పురస్కరించుకొని జనగామ పశుసంవర్ధక శాఖ అధికారులు శనివారం యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్.మనోహర్ మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు, అలాగే మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారన్నారు. జిల్లా కేంద్రంలోనే గాక మండల స్థాయిలో ప్రజలకు సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. జూనోటిక్ వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేసారు. జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులలో రేబిస్ అనే వ్యాధి భయంకరమైనదని, ఇది కుక్కలు మనుషులను గాని లేదా ఇతర పశువులను గాని కరిచినప్పుడు కుక్కల్లో ఉండే లాలాజలం ద్వారా వైరస్ సోకుతుందన్నారు. దీనిని నివారించడం కొరకు ప్రతి సంవత్సరం పెంపుడు జంతువులకు ముఖ్యంగా కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు ఇప్పించాలన్నారు.

ఈ జూనోసిస్ డే సందర్భంగా కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రజలు తీసుకొచ్చిన పెంపుడు జంతువులకు యాంటీవైరస్ టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్ వై. నరసయ్య, డాక్టర్ శ్రీనాథ్ పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుడికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రమాదవశత్తు తాటి చెట్టుపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడిన వనమైన బాలసయ్యగౌడ్‌ను శనివారం బచ్చన్నపేటలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బండపల్లి శంకరయ్య గౌడ్, మండల అధ్యక్షులు పరంధాములు, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు కక్కర్ల రాజు, నాయకులు బొమ్మన రాజయ్య, నల్లగొని బాలకిషన్, బైరగోని వెంకటేష్, వనమైన వెంకటేష్, వనమైన సతీష్, చింతకింది మహేష్ గౌడులు పరామర్శించారు. ప్రభుత్వం తరపున గౌడ కార్పొరేషన్ నుంచి ఎలాంటి బెనిఫిట్స్ విషయంలోనైనా అధికారుల దష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తరపున వచ్చే ఆర్థిక సహాయం వచ్చే విధంగా చూస్తామన్నారు.

పాలకుర్తి తహశీల్దార్‌గా శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి తహసిల్దారుగా పుట్ట బత్తుల శ్రీనివాస్‌ను నియమిస్తూ శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఉత్తర్వులు జారీ చేశారు. పాలకుర్తి తహసిల్దార్‌గా పనిచేసిన తీరందాస్ వెంకటేశం హైదరాబాదుకు బదిలీ కావడంతో ఇంచార్జ్ తహసిల్దారుగా స్టేషన్ఘన్పూర్ తహసిల్దార్ డి.వెంకటేశ్వర్లకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. దీంతో పాలకుర్తి తహసిల్దార్ జనగామ కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న శ్రీనివాసును పాలకుర్తి తహసిల్దార్ గ నియమించడంతో శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ శ్రీనివాస్ కు డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మార్వై శరత్చంద్ర, ఏ ఆర్ ఐ రాకేష్ లతోపాటు ఆఫీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.



తులారం ప్రాజెక్టు కాలువల పనుల పరిశీలన

నవతెలంగాణ-బయ్యారం:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం తులరాం ప్రాజెక్టు, కాలువలను శనివారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. తులారం ప్రాజెక్టు కాల్వలకు జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం తులారం ప్రాజెక్టుని సందర్శించి ఈ యొక్క ప్రాజెక్టు ఎత్తును పెంచాలని ఆయకట్టు రైతులు కోరారు. ఎమ్మెల్యే ఎంపీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులకు మహబూబాబాద్ జిల్లా మంత్రి సీతక్కకు విషయం తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. 2014 లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో అప్పుడు కాలువల మరమ్మతులు త్రిబుల్ ఆర్ పథకం కింద రూ.రెండు కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, అప్పటి నుంచి ఇప్పటివరకు మధ్యలో గెలిచిన ఎమ్మెల్యే పట్టించుకోలేదని, ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేగా కోరం కనకయ్య గెలిచిన తర్వాత ఈ ఆయకట్టు రైతులు అందరూ కలిసి కాలువల పరిస్థితి బాగోలేదని చెప్పడంతో స్పందించి కాలువలను మరమ్మతులు చేయించడానికి సహకరించి పనులు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, మాజీ మండల అధ్యక్షులు పీఏసీఎస్ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముఖ్య ప్రవీణ్ నాయక్, రాసమల్ల నాగేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వెంకటపతి, భూక్య శ్రీను, ఆవుల లింగయ్య, దుస వీరభద్రం, లాకావత్ వెంకన్న, కోడి శ్రీను, రామనాథం, మాన్య, అర్జున్, ఉపేందర్, కోడి బుచ్చయ్య, వట్టం సాంబశివరావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు వారు ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా జూన్, జులై ప్రోగ్రామ్ థీమ్ "గ్రీన్ ఇండియా మిషన్" కింద మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో శనివారం మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలు పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని అలాగే విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. శ్రీ చైతన్య స్కూల్ వారు చేపడుతున్న ఒక మంచి కార్యక్రమమని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, డౌలాగర్ శంకర్ అంబాల శివకుమార్, ప్రిన్సిపాల్ భార్గవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించాలి: డీఈఓ

పెనుగొండ జడ్పీ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్య నభ్యసించాలని మహ బూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం మండలంలోని పెనుగొండ జడ్పీ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని,అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి ఆట పాటలతో ఆనందంగా విద్యాభ్యా సాన్ని కొనసా గించాలని సూచించారు. విద్యార్థులు సమ్మేటివ్ వన్ ఎగ్జామినేషన్ నుండి ఉత్తమ ర్యాంకులను సాధించటానికి ప్రయత్నించాలని, దానికి ఉపాధ్యాయుల సహకారాన్ని ఈ సందర్భంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు డీఈఓ రామారావు సూచించారు. ప్రతి పాఠశాలలో విధిగా విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచిస్తూ మధ్యాహ్న భోజన కార్యక్రమ కార్మికులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కాలేరు యాదగిరి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకట్రాం నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, గురు నాథరావు, హుస్సేన్,మల్లేశం, సత్యం, కిషన్, వెంకటగిరి, వీరేందర్ భీముడు, భాస్కర్, రవికుమార్ విజయచందర్, శ్రీనివాసరావు , ఉపాధ్యాయినీలు మాధవి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కపై ఆరోపణలు చేస్తే సహించం

సీతక్కపై కాదు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి ..

రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా

నవతెలంగాణ-గూడూరు



ప్రజా నాయకురాలు, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమ స్యలపై పోరాడే ప్రజా నాయకురాలు మంత్రి సీతక్క పై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా చేస్తున్నటువంటి దుష్ప్రచారాన్ని, సీతక్క పై చేస్తున్న ఆరోపణలపై చూస్తూ ఊరుకోబోమని రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం... ఇసుకరాళ్ల రాజ్యం పేరుతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని పేర్కొన్నారు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో ఈ పోస్టులు పెట్టారని, నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సరికాదని అయన పేర్కొన్నారు..కరోనాకాలంలో ఎవరికివారు అన్నట్టుగా ఉంటే సీతక్క మాత్రం మారుమూల పల్లెలకు సైతం వెళ్ళి ఆహారపదార్థాలు అందచేసిన మహా నాయకురాలని, సీతక్క నిరాండబరత, సామాన్యుల్లో సామాన్యురాలిగా కలిసిపోయే స్వభావమే ఆమెకు ప్రత్యేకతను తీసుకువచ్చిందని తెలిపారు.నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకురాలిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే టిఆర్ఎస్ సోషల్ మీడియా మీద సైబర్ క్రైమ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా, ప్రజా పాలనలో ప్రజల కొరకు పనిచేసే ప్రజా నాయకుల మీద కాదు ప్రజా సమస్యల మీద ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు..

పాఠశాలలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలి

మేచరాజుపల్లి ఎస్ఎంసి కమిటీ మాజీ చైర్మన్ కోటగిరి కిరణ్

నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేసిన అభివృద్ధి పనులకు, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే అందించాలని మేచరాజుపల్లి ప్రభుత్వ పాఠశాల మాజీ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కోటగిరి కిరణ్ ప్రభుత్వాన్ని కోరినట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని యంపిపిఎస్ పాఠశాలలో 2022-23 సంవత్సరానికి గాను మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.,6,50,000/- లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,.అందులో 2022-23 వరకు రూ.,2,31,732 /- లు నిధులు విడుదల చేశారు. చేసిన పనులకు ఇంకా మిగిలిన డబ్బులు రాక, కొంత పనులు మిగిలి వున్నాయని, .కరోనా సమయం కంటే ముందు ఎస్టిమేషన్ ఎయ్యడం వలన, కరోనా తరువాత వస్తువుల ధరలు పెరిగి నష్టమని తెలిసి కూడా మన ఊరు - మన బడి, మన పిల్లలు అనే ఉద్దేశ్యంతో అందినకాడల్లా అప్పు తెచ్చి. నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి చేశాం.కానీ ఇంతవరకు మిగిలిన బిల్లులు రాక.కొన్ని పనులు అసంపూర్తిగా మిగలడంతో పిల్లలు సైతం ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో స్పందించి మిగిలిన నిధుల విడుదల చేసేలా కృషి చేయాలని కోరుతున్నామన్నారు .

నవతెలంగాణ 5

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

ఆదివారం జులై 07, 2024 www.navatelangana.com

వంద శాతం వన మహోత్సవం పూర్తి: ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ లక్ష్యాలను వంద శాతం సాధించేలా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొక్కలు నాటే ప్రదేశాలు గుర్తించి మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు . జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లను కలిపి పోలీస్ శాఖ తరపున లక్ష మొక్కలు టార్గెట్ పెట్టుకున్నామన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతిరావు,"సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య, ఐటీ సెల్ ఇన్స్‌పెక్టర్‌నరేందర్, ఆర్ఐలు భాస్కర్, సాంబాశివరావు, అనిల్‌లు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- ●దోపిడి విధానాలపై ప్రజా పోరాటాలు..
- ●ఎన్నికల హామీలను అమలు చేయాలి..
- ●ముగిసిన సీపీఎం జిల్లా శిక్షణ తరగతులు
- ●సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపు

నవతెలంగాణ -కేసముద్రంరూరల్

పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేంద్ర, ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కై, ఈ దేశ సంపదను దోచుకుంటూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ విధానాలపై ప్రజాపోరాటాలు నిర్వహిస్తామన్నారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలో హరహర గార్డెన్ లో మూడవ రోజు సీపీఎం రాజకీయ శిక్షణ శిబిరాలు ముగింపు సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు గుణగంటి రాజన్న అధ్యక్షతన నిర్వహించిన సభలో జి.నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకున్నా నేటికీ ప్రజల బతుకులు మారలేదని నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం వచ్చినాక పేదలపై భారాలు పెరిగాయని దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు జీవన పరిణామాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుతోవ పట్టిస్తుందని గత ఎన్నికల ముందు అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న విషయం కాంగ్రెస్‌కు తెలిసిందే. అంగన్వాడీల పదవి విరమణ బెనిఫిట్స్ పై సమ్మె చేస్తుండగా గత ప్రభుత్వం కొన్ని వాగ్దానాలు, హామీలు ఇచ్చిందన్నారు. అంన్‌వాడీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు పని చేసి పదవి విరమణ సమయంలో కనీసం భద్రత కోరుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. అంతేకాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది. రాష్ట్ర విభజన అయి పది సంవత్సరాల తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు సమావేశం జరుగుతుందని, చట్టబద్ధమైన విభజన హామీలు తక్షణమే అమలు చేయాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంచే రెండు రాష్ట్రాలకు సంబంధించిన హామీలను అమలు చేయాలి. భద్రాచలం ప్రాంతంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి మార్గం చూపించాలని. ఆ గ్రామాలు అభివృద్ధి చేయడంలో ఇద్దరు ముఖ్యమంత్రులు మంచి ఆలోచన చేసి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీని కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకురావాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణకు రావలసిన విభజన హక్కులను కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళకు రూ. 28 2500 పింఛన్, ఉపాధి హామీ కార్మికులకు రూ.12 వేలు ఒక సంవత్సరానికి అందజేస్తామని, గ్యాస్ సబ్సిడీ రాష్ట్రంలో ఉన్న అందరికీ అమలు చేయాలని, అదేవిధంగా కౌలు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఏడు మాసాలు పూర్తవుతున్న ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే టిఆర్ఎస్‌కు పట్టిన గతే పడుతుందని ఎద్దేవా చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న క్రమంలో చికెన్ గున్యా డెంగ్యూ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వృద్ధులకు ఇవ్వాల్సిన రూ.4వేల 4000 పెన్షన్‌ను కాలయాపన చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అందుకోసం పార్టీ క్యాడర్ ను రాజకీయ చైతన్యం కలిగించే విధంగా మూడు రోజులపాటు కే సముద్రంలో విజయవంతంగా శిక్షణ శిబిరాలు నిర్వహించిన ఆహ్వాన సంఘం కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు మార్తినేని పాపారావు , అల్వాల వీరయ్య, స్వర్ణపు సోమన్న, శెట్టి వెంకన్న ఆకుల రాజు, మండ రాజన్న కందునూరు శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, కుంట ఉపేందర్, గాడిపెల్లి ప్రేమల, కుర్ర మహేష్, గునుగంటి మోహన్, హరినాయక్ బొల్లం అశోక్ దుడ్డేల రామ్మూర్తి,సీతారాంనాయక్, కందునూరి కవిత, జిల్లా భవన నిర్మాణ కార్మిక నాయకులు తాడబోయిన శ్రీశైలం, భాగ్యమ్మ మండల నాయకులు కేసముద్రం సీపీఎం పార్టీ కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, జయరాజ్, దుండి వీరన్న, నక్క సైదులు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలి

- ●కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పక్క ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లివైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి గ్రామాల్లో సీజనల్ వ్యాధులు (మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్) ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, వసతి గృహాలు, పాఠశాలలు, తదితర పబ్లిక్ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా వసతులు కల్పించాలని, ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉండే విధంగా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. అందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్, డిపిఓ హరిప్రసాద్, ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ శ్రీనివాసరావు, డాక్టర్ అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.



- ●కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలంలో శనివారం ఆకస్మికంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ స్కూల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) అంగన్‌వాడీ కేంద్రం, ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపధ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో ఓపి పెంచాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, వారికి కావలసిన వసతులు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ నిరంతరం అందేలా చూడాలని, డిజిటల్ విద్యా బోధనలు కంప్యూటర్స్ ల్యాబ్ ద్వారా నిర్వహించాలని, నిత్యం మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, వసతి గృహాల్లో ఉండే బాలికల రక్షణ నిమిత్తం నిత్యం పర్యవేక్షించాలని, ఆయుర్వేద వైద్యశాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందిస్తూ, ప్రైమరీ విద్యను వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని, ఉపాధ్యాయుల హాజరు పట్టిక వివరాలను పరిశీలించి, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థిని ,విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి హాజరు అయ్యేలా చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విరాజిత, సహాయ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సత్యవతి, ప్రధాన ఉపాధ్యాయులు వహీద్, ఉప్పలయ్య, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీఓ విజయలక్ష్మిలు ఉన్నారు.

అరెస్ట్ అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలి


నవతెలంగాణ-బయ్యారం:

పాలస్తీనా దేశం పై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న హత్యాకాండను నిరసిస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం హైదరాబాదులోని రాజ్ భవన్ ముట్టడికి పోతున్న పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు ఖండించాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ బయ్యారం సముక్త మండలాల నాయకులు పూజల లచ్చన్న అన్నారు. స్వతంత్ర దేశమైన పాలస్తీనా పై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండ వల్ల 4 లక్షల మంది ప్రజలు చనిపోయారన్నారు. హాస్పిటల్స్, స్కూల్స్, పునరావాస కేంద్రాల పై బాంబుల దాడులు చేస్తూంటే అమెరికా మద్దతిస్తుందన్నారు. ం. భారత మోడీ సర్కార్ అలీన ఉద్యమాన్ని తుంగలో తొక్కి దుర్మార్గ ఇజ్రాయిల్ కు మద్దతు సరికాదని అన్నారు. మోడీ సర్కార్ బొగ్గు గనుల వేలం చేస్తూ దేశ సంపదను ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. అరెస్టు చేసిన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర, కేంద్ర నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయినవారిలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి పాలెం చిన్న చంద్రన్న, జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బయ్యారం మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మసత్యంలు ఉన్నారన్నారు. ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అలానే చేస్తే ప్రజా అగ్రహానికి గురిగాక తప్పదని అన్నారు.

ఎడ్జెర్లలో వీధి కుక్కల స్వైరవిహారం.. ముగ్గురిపై దాడి

నివారించాలని కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తూ మహిళలపై దాడులు చేసి గాయపరిచిన సంఘటన శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామంలో వీధి కుక్కలు వీధుల్లో సంచరిస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయని తెలిపారు. వారం రోజుల వ్యవధిలోనే గ్రామంలో నలుగురిపై దాడికి పాల్పడ్డాయని దీంతో గాయల పాలయ్యారని పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల్లో గోలోజు శ్రీనివాసాచారి(6) ఆరు సంవత్సరాల కూతురు నారమల్ల దివ్య, జంగం పూలమ్మ అనే వివాహిత మహిళ పై దాడి చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వీధి కుక్కల స్వైరవిహారాన్ని అరికట్టాలని, అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ మండల గౌరవ అధ్యక్షులు మల్లెపంగు విజయ్, జిల్లా కమిటీ సభ్యులు గోపి రమేష్, గ్రామ కార్యదర్శి వడ్లకొండ నవీన్, ఉపేందర్ లు అధికారులను కోరారు.

భీముని పాదం జలపాతం పరవళ్ళు..

నవతెలంగాణ-గూడూరు



భీముని పాదం జలపాతం వర్షాలతో పరవళ్ళు తొక్కుతుంది మండలంలోని సీతానగరం గ్రామ పంచాయతీ కొమ్ములవంచ గ్రామ అటవీ ప్రాంతంలో శనివారం కురిసిన భారీ వర్షంతో జలపాతం వద్ద నీటి ప్రభావం పెరిగింది. దీంతో సందర్శకులు సందడి చేశారు.

విద్యార్థులు శాస్త్రీయ దక్పథం పెంపొందించుకోవాలి

జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్

నవతెలంగాణ-నెల్లికుదురు



విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ అన్నాడు మండలంలోని మునిగిలవీడు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు నాగనబోయిన స్వప్న తో కలిసి జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు దేశెట్టి యాకన్న ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి శాస్త్రి ఆలోచనను, శాస్త్రీయ దక్పథాన్ని,శాస్త్రీయ ఆలోచనను కలిగి ఉండి మూఢనమ్మకాలు లేని సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు మనల్ని పట్టిపీడిస్తున్న అనేక మూఢనమ్మకాల గురించి విద్యార్థులకు అనేక ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు దేశెట్టి యాకన్న ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, రామస్వామి, మురళీకష్ణ, సుదర్శన్, భవాని, యాకన్న, రంజిత్ కుమార్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వ్యాపారిపై కేసు నమోదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



పీఏసీఎస్ దన్నసరి కేసముద్రం సేల్ పాయింట్ నుండి, 45 బస్తాల యూరియా అక్రమంగా పీఏసీఎస్ ధనసరి సేల్స్ ఇంచార్జ్ ఇనగల సుధీష్ , వాంకుడోత్ భీకనా గ్రామం సబ్ స్టేషన్ తండా కేసముద్రం మండలం ఆటో ద్వారా 45 బస్తాల యూరియా ఆర్ ఎఫ్‌సీ ఎల్ కంపెనీ వి, మడూరి దినేష్ ఎరువుల వ్యాపారి వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపు కు అక్రమంగా తరలించినట్టుగా, మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న , అసిస్టెంట్ రిజిస్ట్రార్, డీసీవో మహబూబాద్ ఎం. ప్రవీణ్ కుమార్ విచారణలో తేలింది . పీఏసీఎస్ ధన్నసరి కేసముద్రం పాయింట్ , వెంకటేశ్వర ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. 45 బ్యాగులను, 25 బ్యాగులను ముగ్గురు రైతులకు విక్రయించగా మిగిలిన 20 బస్తాల యూరియా వెంకటేశ్వర ఎరువుల దుకాణంలో నిలువ ఉంచగా, కే సముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న పంచనామా నిర్వహించి సీజ్ చేశారు. 20 బస్తాల యూరియాను సమీపంలో ఉన్న ఋషి ఫెర్టిలైజర్ షాప్ యందు బాండ్ ఆఫ్ కస్టడీ నిర్వహించి భద్రపరిచారు..అట్టి డీలర్ పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం, 6ఏ కేసు నమోదు చేశారు. ఈవివరాలను జిల్లా ఉన్నతాధికారులకు తదుపరి శాఖపరమైన చర్యల గురించి నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ధనసరి సొసైటీ యందు అక్రమంగా యూరియాను తరలించిన సేల్స్ ఇన్‌ఛార్జ్ తినగల సుదీప్‌ను పాలకవర్గం ఆదేశాల మేరకు శాశ్వతంగా తొలగించారు. ఈకార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న , అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.ప్రవీణ్ పీఏసీఎస్ సీఈఓ గోపాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

సైబర్ హైజీన్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శనివారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ "సైబర్ హైజీన్" అనే పోస్టర్ విడుదల చేశారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఇందులో సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలి అంటే చేయవలసిన పనులు, చేయకూడని పనులు గురించి ప్రచురించినట్లు తెలిపారు. ఈ పోస్టర్‌ను ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, గవర్నమెంట్ ఆఫీసులు, స్కూల్స్, కాలేజెస్ ఇతర ప్రదేశాల్లో అంటించి ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. అనుకోని విధంగా మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి డయల్ చేయాలి లేదా www.cybercrime.gov.in కు లాగిన్ చేసి కంప్లైంట్ నమోదు చేయవలసిందిగా ఎస్పీ కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య మహబూబాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మహబూబాబాద్ తిరుపతి రావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య కురవి ఎస్సై గోపి, రూరల్ ఎస్సై దీపిక, గన్ మెన్ శ్రీధర్‌లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

జడ్పీటీసీ యూనియన్ గౌరవాధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆటో కార్మికుడు బందు మల్లేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని యూనియన్ గౌరవ అధ్యక్షులు, స్థానిక జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అమరవీరుల స్తూప వద్ద రోడ్డు ప్రమాదంలో వమృతి చెందిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ తొర్రూరు టు మరిపెడ రూట్ అధ్యక్షులుగా కొనసాగుతున్న మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి మహబూబబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మనుషులు చనిపోగా అందులో ప్రధానమైన వ్యక్తి ఆటో డ్రైవర్ బందు మల్లేష్ అని అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన మల్లేష్ దళిత కుటుంబానికి చెందిన నిరుపేద ఆటో కార్మికుడు, గ్రామంలో మంచి పేరున్న మర్యాదస్తుడిగా గుర్తింపు కలిగిన వ్యక్తి అని అన్నారు. అర్థాంతరంగా ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం విచారకరమని, ప్రభుత్వం స్పందించి ఈ ప్రమాదంలో మరణించిన అన్ని కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకించి ఆటో కార్మికుడైన మల్లేష్ అతనిపైన ఆధారపడ్డ కుటుంబం ఇబ్బందుల పాలు కాకుండా రూ.25 లక్షల రూపాయలు తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆనంతరం అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కంచనపల్లి మల్లేష్, మంగళ పల్లి వెంకన్న, ప్రతాప్, చారి, యాకయ్య వెంకన్న, దళిత నాయకులు రాయిశెట్టి ఉపెందర్, లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.



అందరిలో సహాయ దక్పథం ఉండాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

సమాజంలో సాటి మనిషికి సాయం చేయాలనే మానవ దక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని సామాజిక కార్యకర్త మంద నరేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మరాయనిపహాడ్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ పూదోట శౌరీలు ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాలతో పాటు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తమ మిత్ర బందం సహాయ సహకారాలతో పేద విద్యార్థులకు మెటీరియల్ బహుకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజమ్మ, విద్యాసాగర్, మోతీలాల్, జగదీష్, జాన్,శ్రీను, ప్రణీత్, భార్గవ్, వనపర్తి శోభన్, శరత్‌సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువత పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాలల్లో నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల బంజరఎల్లాపూర్, పంభాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచితంగా టీఎస్ యుటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. గోవిందరావుపేట మండలానికి చెందిన కీర్తిశేషులు వీరపనేని రామదాసు, వెంకటసుబ్బమ్మ గార్ల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యాబోధన చేస్తుండగా వారికి తమ వంతుగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు దాతలు తెలిపారు. అనంతరం తాడ్వాయి మండల టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు, గోవిందరావుపేట టీఎస్ యుటీఎఫ్ మండలాధ్యక్షులు వంగ పాపయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకరిస్తున్న దాతలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాప హనుమంతు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు సహజమని, పదోన్నతులు అదష్టమని జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పదోన్నతులు, బదిలీలు కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి పదోన్నతి పై బదిలీ పొందిన తెలుగు, హిందీ ఉపాధ్యాయురాలు బదిలీపై పాఠశాలకు విచ్చేసిన హిందీ ఉపాధ్యాయులు జాఫర్ అలీ క్రీడోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ మదన్మోహన్ తెలుగు ఉపాధ్యాయులు హమీద్‌కి స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాతం రాజేందర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పదోన్నతులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం, అందులో పాఠశాల ఉపాధ్యాయులకు పదోన్నతులు రావడం ఆనందదాయకం అన్నారు. పాఠశాలలో పని చేసినన్ని రోజులు అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. నూతనంగా చేరిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం పిట్టల మల్లయ్య, బానోత్ దేవ్‌సింగ్, శిరుప సతీష్‌కుమార్, తోట చంద్రమౌళి, మహమ్మద్ హమీద్, మహమ్మద్ జాఫర్ అలీ, మదన్మోహన్, గుండేటి మమత, పోరిక వసంత, శివనాధుని శారద, బై కానీ రజిత, రంగిశెట్టి రాజేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి హైదరాబాదుకు పశువులు నిత్యం తరలిపోతున్నాయనే సమాచారం మేరకు శనివారం ఏటూరునాగారం చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా అక్రమంగా తరలిస్తున్న 23 పశువులను పట్టుకున్నట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. పశువులను అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించి డీసీఎం వాహనంతో పాటు డ్రైవర్, క్లీనర్లను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. డీసీఎం డ్రైవర్ వెంకటాపురం మండలం లింగాపురం గ్రామానికి చెందిన సయ్యద్ ఇర్ఫాన్ ఇతనితో పాటు క్లీనర్ గా పనిచేస్తున్న జంగాలపల్లి గ్రామానికి చెందిన మారపాక రాజులపై కేసులు నమోదు చేశామన్నారు. పశువులను అక్రమంగా గోవధకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పి పోలీసులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన మేడిశెట్టి ఉప్పలయ్య శనివారం మరణించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమములో మండల నాయకులు ప్యాక్స్ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్‌రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు సురేందర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్, కంటెం సుధాకర్, అజయ్‌రావు, సూరయ్య, శంకర్, సాయి, అశోక్, భాస్కర్, బుద్దె కుమారస్వామి, జగన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన గుండేటి నరేంద్ర

నవతెలంగాణ-కాశిబుగ్గ


ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను శనివారం 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సారయ్యను శనివారం కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి పోచమ్మ మైదానంలోని బస్వరాజు సారయ్య ఇంటికి చేరుకుని ఆయన్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 20వ డివిజన్ అధ్యక్షుడు కుసుమ సతీష్, నాయకులు జన్ను వేణు, సారంగ పాణి, కొమురయ్య, స్వరాజ్, దయాకర్, సాయి, చిరంజీవి, బాలరాజు, చంద్రశేఖర్, గోవర్ధన్, లక్ష్మీనారాయణ, నటరాజ్ పాల్గొన్నారు.



ఆదర్శ గురువుకు ఘనమైన వీడ్కోలు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన శీలం శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 38ఏండ్లుగా తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన శ్రీనివాస రెడ్డి ఎంతోమంది విద్యా ర్థులను ఉత్తమ పౌరులుగా దిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పోరిక స్వరూప్‌సింగ్, చల్లగురుగుల మల్లయ్య, వెంకటరమణ, రంగు ఆనంద్, పోరిక రవికుమార్, ప్రభాకర్,కుమార్‌బాబు, రాజ్యలక్ష్మి, రాజేష్ షిండే, అమ్మాజిరాణి పాల్గొన్నారు.



ఇంటింటికి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శనివారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి 6 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వ్యక్తి గత సంరక్షణ భాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు,ఫీల్డ్ అసిస్టెంట్లు లింగమూర్తి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..

ఉమ్మడి జిల్లా శాఖ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కే జగన్ మోహన్

నవతెలంగాణ-తాడ్వాయి



2024-25సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ హైద్రాబాద్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ గౌరవ సంచాలకులు డాక్టర్ కె జగన్ మోహన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100మందిని రాత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. డిగ్రీ ఉతీర్ణులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు తేదీ జూన్ 17నుండి జులై 10వరకు www.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తులు చేసుకోగలరనీ, ప్రవేశ పరీక్ష తేదీ 27.07.2024 రోజున హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి ఎస్సీ స్టడీ సర్కిల్ బంజర హిల్స్ హైదరాబాద్‌లో సివిల్ సర్వీసెస్ క్రిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన వసతితో కూడిన పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-ములుగు

డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ సమా వేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో చాలా మంది చెరువులు, వాగులు, చలిమల ద్వారా వచ్చే సహజసిద్ధమైన తాగునీటిని ఉపయోగిస్తున్నారని, అలా చేయడం సురక్షితం కాదన్నారు.

ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉండే ఆశ కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్ లకు, మహిళ



సంఘాల సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్‌ను అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు.అటవీ ప్రాంతంలో ఉండే గుత్తి కోయ గ్రామాలలో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులు నిరంతరం గ్రామాలను పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గుత్తి కోయ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం కోసం స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం కోసం హెల్త్ వాలింటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల స్థాయి నుండి జిల్లా ఆసుపత్రి స్థాయి వరకు మూడు నెలలకు సరిపడా అందుబాటులో ఉండాలని, సస్పెక్టెడ్ డెంగ్యూ, మలేరియా కేసులకు తగిన చికిత్సను అందించి పరిస్థితిని బట్టి పై ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. డీఎంఅండ్‌హెచ్ఓ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా గత సంవత్సరం స్థితిగతులను, సమస్య ఆత్మక ప్రాంతాలను, వాటిని ఎదుర్కొన్న తీరును వివరించారు.ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూరింటెండెంట్ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్, ప్రోగ్రాం అధికారి రవీందర్, ఏటూర్ నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ సురేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ జినకల దుర్గారావు, ఎంపీడీవోలు, హెచ్ఈ భాస్కర్, ఏపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా జాకారం గ్రామంలో గల టీఎస్ డబ్ల్యూఆర్ఎస్‌లో నార్కోటిక్ బ్యూరో (టీజీఎన్ఏబి) వరంగల్, ములుగు జిల్లా పోలీసులు శనివారం సంయుక్తంగా డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ యాదగిరి అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదులు మాట్లాడుతూ డ్రగ్స్ రకాలు, అవి ఏ ఏ రూపాలలో ఉంటాయి, వాటికి యువత ఎలా అడిక్ట్ అవుతున్నారు అనే విషయాలను వివరించారు. డ్రగ్స్ వాడడం వల్ల కలిగే మానసిక, శారీరకంగా కలిగే నష్టాలు, సమాజానికి కలిగే నష్టాలు, పిల్లలందరికీ



వివరించారు. డ్రగ్స్ అలవాటు చేసుకొని జీవితాలు పాడు చేసుకున్న కొంత మంది వ్యక్తుల గురించి వివరించి అట్టి అలవాట్లు చేసుకోకూడదని సూచించారు.డ్రగ్స్ అడిక్షన్‌కి సంబంధించిన టీజీఏఎన్బి తయారు చేసిన కొన్ని వీడియోలు, డ్రగ్స్ నిర్మూలనకు, సష్టించిన ఫోటో లు చూపించి అవగాహన కల్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో ఎవరైనా గంజాయి తాగే వారు కనిపించిన, సమాచారం తెలిసిన వెంటనే 100 నెంబర్ లేదా నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 8712671111 కి కాల్ చేయవలసిందిగా కోరారు.ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు చేసే కార్యక్రమాలు విద్యార్థులకు తెలిపారు. యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులతో ప్రతిజ్ఞా చేయించారు. కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో వరంగల్ సీఐ రాజేష్, సిబ్బంది, ములుగు శంకర్, ఎస్సై వెంకటేశ్వరరావు, సిబ్బంది, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సహకరించాలి

సంపూర్ణత అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

పలిమెలలో యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ప్రారంభం

నవతెలంగాణ-పలిమెల

వెనుక బడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పలిమెల మండల కేంద్రంలో సంపూర్ణత అభియాన్ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి సంపూర్ణతా అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివద్ధి శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుక బడిన ప్రాంతాల అభివద్దే లక్ష్యంగా నీతి ఆయోగ్ దేశవ్యాప్తంగా 500 బ్లాకులను ఎంపిక చేయగా అందులో మన జిల్లా నుండి మహముత్తారం, పలిమెల మండలాలు ఎంపిక కాబడ్డాయని తెలిపారు.



యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ ప్రత్యేక నిధుల ద్వారా రానున్న మూడు నెలల నిర్దేశిత కాలంలో వైద్య, విద్యా, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణాభివద్ధి తదితర అన్ని శాఖల సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. జూలై 4 నుండి సెప్టెంబర్ 30, 2024వరకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన పారామీటర్ల ప్రకారం అన్ని శాఖలు పనిచేయాలని ఆదేశించారు. మండలం లోని ప్రతి గడపకు ఈ కార్యక్రమం చేరాలని నూటికి నూరు శాతం లక్ష్యం సాధించాలని కోరారు.గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన నవజాత శిశువులు జన్మిస్తారని, గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండి క్రమం తప్పక వైద్య సేవలు పొందే విధంగా వైద్య, మహిళా సంక్షేమ శాఖలు కషి చేయాలని ఆదేశించారు. ఆశాలు, ఏఎన్ఎం లు వైద్య సేవలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి బిడ్డ ప్రాణాంతక మైన వ్యాధుల బారిన పడకుండా 11 రకాల వ్యాక్సిన్లు వేయించాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో 30 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరూ మధుమేహం, బిపి పరీక్షలు చేయించుకోవాలని నిర్ధారణ అయినవారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఏదైనా తినే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని అపరిశుభ్రత వల్ల రోగాల వ్యాప్తి జరుగుతుందని అన్నారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచేందుకు ఈ సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అధికారులకు ప్రజలు సహకరించాలని ప్రతి ఇంటి నుండి పొరపాట్లు లేకుండా డాటా తయారు చేయాలని సూచించారు. కాలానికి అనుగుణంగా గ్రామాలలో మార్పులు వస్తున్నాయని మరింత అభివద్ధి సాధించాలని పిల్లల చదువు, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించి సంపూర్ణత అభియాన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, యాస్పిరేషనల్ ప్రొఫెషనల్ గాయత్రి, సిపిఓ సామ్యూల్, డిఎంహెచ్ఓ మధుసూదన్, డిపిఓ నారాయణ రావు, డిఆర్డిఓ నరేష్ , ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, మహిళా సంక్షేమ అధికారి అవంతి, డీఈఓ రాజేందర్, పిఆర్ ఈ ఈ దిలీప్, తహసీల్దార్ హేమ, ఎంపిడిఓ శ్రీనివాస్, సీడీపీవో రాధిక పాల్గొన్నారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఇనుగుర్తి

పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకుని అనారోగ్యంతో మతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన నదునూరి శ్రీను జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2000-2001 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివారు. ఇటీవల శ్రీను అనారోగ్యంతో మతిచెందాడన్న విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు వారి వంతు సహాయంగా40 వేల రూపాయలను తమ కూతురు శ్రీనిక కు భవిష్యత్తులో తమ చదువుకు ఉపయోగపడుతుందని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ మేరకు ఫిక్స్ డిపాజిట్ బ్యాండ్ పేపర్ ను మిత్రుడి భార్యకు అందజేశారు. అనంతరం స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో శ్రీరామ్ చందర్, గండి అశోక్, ఆవులయాకన్నా, ఎండి సలీం, మెట్టురాజు, జడల యాకన్న,ఆవుల వీరన్న,తోట వీరన్న, వద్దిరాజు శ్రీను, బుల్లోజు శ్రీనివాస చారి,వడ్డేపల్లి లక్ష్మీనారాయణ, కుమారస్వామి, ఎర్రం శ్రీను, పొన్నం కవిత, కుమార్ మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుత వర్షాకాల సీజన్ లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముల్కనూరు పిహెచ్ సి వైద్యులు నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం పంచాయతీ పరిధిలోని మంగళ తండాలో శనివారం ముల్కనూరు పిహెచ్ సి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వలన టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా తదితర విష జ్వరాల బారిన పడకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచీ చల్లార్చి వడగట్టిన నీటి ని త్రాగాలని సూచించారు.



ఈ వైద్య శిబిరంలో పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది ఇంటికి వెళ్ళి దోమల నివారణ మందులను స్ప్రే చేస్తూ శానిటేషన్ చేపట్టారు. ఈ కార్యక్రమం లో పిహెచ్ సి అధికారులు, సిబ్బంది సక్కుబాయి, శ్రీహరి,ఇస్మాయిల్, రాధాకష్ణ,ఎంఎల్ హెచ్ పి నవ్యఏ ఎన్ యంలు,ఆశా లు,న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు ఉన్నారు.

ఉచితంగా నోట్‌బుక్కులు, పలకల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కే సముద్రం మండలంలోని కల్వల కాంప్లెక్స్ పరిధిలోగల బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉచిత్రంగా పిల్లలకు కావల్సిన ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేశారు. కేసముద్రం స్టేషన్కు చెందిన సద్గురు శానిటరి షాపు యజమాని తాళ్ళపల్లి రాజు విద్యార్థులకు నోటుబుక్కులు, పలకలు, క్రేయాన్స్, పెన్సిల్స్, చెక్మార్, ఎరేజర్, బలపాలు అందించారు. వీటిని కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయ బండారు నరేందర్ అందించారు ఈ కార్యక్రమంలో, వెలిశాల సవీన్, వెంకట రమణ, ఇసంపల్లి ఉదయ్, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, గ్రామ కార్యదర్శి రాజేష్, అంగన్వాడి టీచర్ గుగులోతు నీల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గున్నారు.

ఇసుక లారీలు ఢీకొని పాడి గేదెలు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని రోహిర్ సమీపాన శనివారం ఇసుక లారీలు ఢీకొని రెండు పాడి గేదెల మతి చెందాయి. వెంకటాపురం మండలం నుండి రాత్రి పగలు తేడా లేకుండా అతివేగంగా ఇసుక లారీలు వస్తుంటాయి. జాతీయ రహదారిపై పశువులు, మనుషుల ప్రాణాలకు లెక్క లేకుండా పోయింది. గతంలో మనుషుల ప్రాణాలు తీసిన ఇసుక లారీలు ఇప్పుడు పాడి గేదలను బలి చేస్తున్నాయి. ఈ గేదెలు శంకరాజుపల్లి గ్రామానికి చెందిన నాయకపు దేవేంద్రవిగా తెలిసింది. కాగా బాధితురాలు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

శాలువాలతో ఘనంగా సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పస్రా సీఐ రవీందర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సీఐ రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో కొంతమంది యువత మద్యం మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని, చెడుమార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కషి చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, నూశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ లు గడ్డం అరుణ, జాజ చంద్రం మహిళా నాయకులు సోమనాగమ్మ, నాయకులు ఎండి రఫీక్, గడదాసు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-వాజేడు

ప్రభుత్వ నిషేధిత గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వాజేడు ఎస్సై హరీష్ సూచించారు. చెరుకూరు గ్రామంలో వాహనాలు తనిఖీలు నిర్వహించి అనంతరం కిరాణా షాపులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కిరాణా షాప్ యజమానులకు గంజాయి గుట్కా లాంటి మత్తు పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

పెండింగ్‌లోని స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని పీడీఎస్‌యు వరంగల్ జిల్లా నాయకుడు కొమ్ముక రవి డిమాండ్ చేశారు. పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఆర్డీవోకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. సందర్భంగా రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను పూర్తిగా పేదవారికి దూరం చేసే ఉద్దేశంతో మూడేండ్ల నుంచి రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం పెండింగ్‌లోని ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు మహేష్ ముషరాఫ్ శివ సాయి కష్ణ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన 'తేజరాజు'

నవతెలంగాణ-గోవిందరావుపేట

బలిదాన్ దివస్‌లో కార్యక్రమంలో భాగంగా జూన్ 23నుండి జులై 6వరకు బూత్ స్థాయిలో మొక్కలు నాటుతున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు మద్దిలేని తేజ రాజు తెలిపారు. శనివారం మండలంలోని 75వ బూతులో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారం సురేష్ మద్దినేని శ్రీనివాసు, గజ్జి కుమార్, సుతారి అనిల్, వేముల నరేష్, వర్ధన్ కొమరయ్య, ముక్కాల వీరస్వామి, మద్దినేని రామనరసమ్మ, లకావత్ నిరోషా, గండికోట సెంచు, మద్దినేని కోహల్ కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుండి 2024 విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వశాఖ ఢిల్లీ వారు ఆహ్వానిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని శనివారం తెలిపారు. nationalawardstoteach-ers.education.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను ఈనెల 15 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునీ తెలిపారు. ఈ అవకాశాన్ని ములుగు జిల్లాలోని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోగలరని పాణిని తెలిపారు.

సైడ్ కాల్వ పూడికతీత పనులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుండి జేఆర్ఆర్ గార్డెన్ వరకు వున్న సైడ్ కాలువకు జేసీబీ సహాయంతో పూడిక తీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృత్యువాత

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామంలో గౌని శిరీష చెందిన పాడి గేదే విద్యుత్ షాక్‌తో మత్య వాత పడిన సంఘటన శనివారం జరిగింది. రైతు శిరీష తెలిపిన కథనం ప్రకారం.. మేత కోసం వెళ్ళిన పాడి గేద ఊరు చివరలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు ఇరుక్కొని విద్యుత్ షాక్ తో దుర్మరణం చెందినట్లు తెలిపారు. అధికారులకు సమాచారం తెలిపిన స్పందించలేదని వారికి ఇస్తున్నారు. ఈ గేద నిలువ సుమారు రూ:60 వేల రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. కావున ప్రభుత్వం ఆదుకోవాలని రైతు శిరీష కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | జులై 07, 2024 | www.navatelangana.com

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మండల కో కన్వీనర్ మంద యాకమల్లు తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .1994 నుండి 2024 వరకు ఎమ్మార్పీఎస్ మాదిగలు ఉపకులాలకు చేదోడు వాదోడుగా ఉంటూ అన్ని కార్యక్రమాలలో ముందుంటూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవానికి ప్రతి ఒక్కరూ మాదిగ కులం నుండి మాదిగ ఉపకులాల నుండి తొర్రూరు పట్టణ కేంద్రంలో జెండా ఎగురవేసి ప్రతి గ్రామాన జెండా ఎగిరేయాలని పిలుపునిచ్చారు. తొర్రూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వం బలపరచాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండా కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణకు హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీధర్ సింగ్, ఎన్ఎస్ఎస్ పిఓ కే.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఉన్న విద్యుత్ ఫీడర్ లైన్ పరిధిలోని కాలనీలలో నేడు ఆదివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఏఈ నవ్య లైన్‌మెన్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని కంకర బోర్డు ఇందిరా కాలనీ కృష్ణ కాలనీ, సిగ్నల్ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, మిలటరీ కాలనీ ధర్మన్న కాలనీ, నందమూరి నగర్ కాలనీలలో విద్యుత్తు లైన్‌కు కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు కొడుతున్నందున విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వినియోగదారుల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అదనపు కట్నం కోసం వేధింపులు...
ముగ్గురి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల:

అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గార్ల పట్టణానికి చెందిన ఆదెర్ల సరిత అనే యువతితో ఇల్లందు మండలం కట్టుగూడెం గ్రామానికి చెందిన ఆదెర్ల రవి అలియాస్ రమేష్ అనే ఆర్ఎంపీ డాక్టర్ తో గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన కొన్నేళ్ల వరకు వీళ్ళ సంసారం సాఫీ గానే జరిగిందని భర్త రవి, అత్త రాంబాయి, మరిది నగేష్ లతో కలిసి అదనపు కట్నం కావాలని గత కొంత కాలంగా శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని బాధితురాలు సరిత పోలీస్ స్టేషన్‌లో లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. సరిత ఫిర్యాదు మేరకు బిఎన్ ఎస్ యాక్ట్ క్రింద ముగ్గురి పై వరకట్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

ఇకపై ఫోన్ పే, గూగుల్ పేలలో
కరెంటు బిల్లులు కట్టరాదు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణలోని విద్యుత్ వినియోగదారులకు టీజీఎస్పీడీసీఎల్ కీలక రిక్వెస్ట్ చేసిందని.. ఇకపై కరెంట్ బిల్లులు టీజీఎస్పీడీసీఎల్ వెబ్‌సైట్ లేదా టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ లలో మాత్రమే చెల్లించాలని మహదేవపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ నవతెలంగాణ కు శనివారం తెలిపారు. ఇప్పటినుంచి విద్యుత్ బిల్లులు కేవలం విద్యుత్ శాఖ కు చెందిన యాప్ ల ద్వారా లేదా నేరుగా విద్యుత్ శాఖకు చెందిన ఆఫీస్ ల వద్ద మాత్రమే చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ కోరారు.

ఏఈఓగా విధులు నిర్వర్తిస్తూనే.. ఏవో పోస్ట్ సాధించిన జావేద్‌ఖాన్

నవతెలంగాణ-మరిపెడ

కృషి,పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించాడు ఓ యువకుడు.గత సంవత్సరం మే26 న టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా తాజాగా టీఎస్పీఎస్సీ విడుదల చేసిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జావీద్ ఖాన్ ఏవో గా సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా జావిద్ ఖాన్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ తాను స్థానిక శ్రీ రాఘవ విద్యానికేతన్ లో చదువుకున్నానని, పదవ తరగతిలో 540 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచినట్లు తెలిపారు, మెదక్ లోని బసంత్‌పూర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో అగ్రికల్చర్ డిప్లమా 9.25 ఓజిపిఏ తో పూర్తి చేశానని, తరువాత అగ్రిసెట్ ఎగ్జామ్ రాసి రాష్ట్రస్థాయిలో ఆరవ ర్యాంక్ సాధించి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్ర



నగర్ లో అగ్రికల్చర్ బీఎస్సీ లో సీటు సాధించి 8.6 ఓజిపిఏ తో డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఆ తరువాత 2016లో టీఎస్పీఎస్సీ కండక్ట్ చేసిన ఏఈఓ పరీక్షలో సెలెక్ట్ అయ్యి బురాన్ పురం ఏఈఓ గా నియమించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో విధులు నిర్వహిస్తూనే పోటీ పరీక్షలకుసిద్ధమయ్యానని, పగలు ఉద్యోగం చేస్తూ రాత్రి చదువుకునేవాడినని, తన తండ్రి బషీద్ ఖాన్, తల్లి రెహానా బేగంలు ముందు నుండి ప్రోత్సహించేవారని ఇంటికి పెద్ద కొడుకు నైనా కూడా కుటుంబ బాధ్యతలు, సమస్యలు నా దాకా రాకుండా వాళ్లే చూసుకుంటూ నన్ను చదువులో ప్రోత్సహించారని, జీవిత భాగస్వామి సహకారం మరువలేదని, ఉదయం ఉద్యోగం చేస్తూ రాత్రులు చదువుకుంటూ ఉండడంతో ప్రోత్సహించేదని సపోర్టుగా ఉండేదన్నారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి పరీక్షలో 148 పోస్టులు ఉండగా రాష్ట్రవ్యాప్తంగా 8500 మంది పోటీపడ్డారని, జూన్ 26న విడుదల చేసిన ఫలితాలలో తాను సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందని తెలిపారు. రైతులకు వ్యవసాయానికి సేవ చేయడమే తన కర్తవ్యమని గుర్తు చేశారు. మండల కేంద్రానికి చెందిన జావేద్ ఖాన్ చిన్న వయసులోనే మండల స్థాయి లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో జావేద్‌ను డిపార్ట్మెంటులోనే కాకుండా బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులందరికీ అభినందిస్తున్నట్లు తెలిపారు.

బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంస్కర్త



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా వెలికట్ట పాల కేంద్రం సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ జనరల్ సెక్రెటరీ దళితరత్న సోమరపు ఐలయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మన దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో శాఖలను నిర్వహించి తనదైన ముద్ర వేసి భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటే విధంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ ప్రముఖులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, బందు రవి, దీకొండ యాకన్న, ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు డి.కిషన్ నాయక్, బందు వెంకన్న, నాయకులు రాయిశెట్టి వెంకన్న, రాయిశెట్టి ఉపేందర్, ఎండి అమర్, బంద్ సంజీవ, జె టి కు నాయక్, జె.రమేష్, జె.స్వామి తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

భారతదేశ తొలి ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ రామ్ వర్ధంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు గుండా వెంకట్ రెడ్డి,టి.కష్ణగౌడ్,తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు జి.యం.టి రామారావు లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.కుమార్ గౌడ్, బాణోత్ హతీరాం, జాస్తి సాగర్‌బాబు, ఆదెపు వెంకటేశ్వర్లు, జగన్నాథం, వెంకటేశ్వర్లు, రావూజీ,ె ఓ.వెంకన్న, వీరన్న, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

మహబూబాబాద్:

భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, ఆర్డీవో అలివేలు, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కామ సంజీవరావు మంగళంపెల్లి కన్నా , దౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్, ఇనుగుర్తి సుధాకర్, దర్శనం రామకృష్ణ , పొన్నాల యుగేందర్, పాలబిందెల మల్లయ్యలు పాల్గొన్నారు.

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మల్హర్ రావు

హిందూ జాతీయవాద నాయకులు, హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ నేత భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజెపి మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. శనివారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన తాడిచర్ల లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి,ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. .. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జీ మల్లెవేణి రమేష్, బూత్ అధ్యక్షులు తోకల గట్టయ్య, అంగజాల సంజీవ్, బిజెపి నాయకులు కోట నవీన్, ఊదరి మహేష్, నిషాన్, చిగురు సంజీవ్, కుమార్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం హిందూ జాతీయవాద నాయకుడు,భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతావనికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

మహదేవ్‌పూర్:

భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ జాతీయవాది, కేంద్రమంత్రి వర్యులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గ జయంతి సందర్భంగా కాటారం మండల కేంద్రంలో శనివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి అనంతరం అరటి పండ్లు పంపిణి చేశారు.

ఈకార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, హనుమయ్యా రాజు, వేణు, , బీజేపీ నాయకులు ఉన్నారు.

కారు ఆటో ఢీకొన్న ఘటనలో
కేసు నమోదు...

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి శివారు చారి తండా సమీపంలో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై కరుణాకర్ వివరాల ప్రకారం మండలంలోని రామనుజపురం గ్రామానికి చెందిన బొడ్డు సురేందర్ కారును అతివేగంగా డ్రైవింగ్ చేసి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న అరుగురిలో పగిండ్ల కొమురయ్య, భూక్య నరేష్, బంధు మల్లేష్ ముగ్గురు స్పాట్ లోనే మృతి చెందగా మరో ముగ్గురు పగిండ్ల మంజుల, పగిండ్ల అంజలి, అక్కినపల్లి అర్చనలకు తీవ్ర గాయాలై సీరియస్ గా ఉండటంతో వరంగల్ కు తరలించారు. కారును ఓవర్ స్పీడ్ నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని మృతుల కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కారు డ్రైవర్ సురేందర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.